నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 9, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు








బోర్డులకే పరిమితం
నెరవేరని లక్ష్యం

## నిరుపయోగంగా
# క్రీడాప్రాంగణాలు



**ప్రభాతవార్త, సూర్యాపేట :** గ్రామీణ ప్రాంతాలలో ఎంతో మంది నైపుణ్యం కలిగిన క్రీడాకారులు ఉన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో సైతం క్రీడల్లో రాణిస్తూ రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తీసుకువస్తున్నారు. గేమ్స్, స్పోర్ట్స్‌ల్లో నిరంతరం శిక్షణ పొందుతూ వివిధ స్థాయిల్లో నిర్వహించే పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటుకుంటున్నారు. విద్యార్థి దశ నుండే పాఠశాల స్థాయిలో క్రీడానైపుణ్యాలను పెంపొందించుకుంటున్నారు. ఆ తరువాత మండల స్థాయి నుండి అంచెలంచెలుగా జాతీయ స్థాయికి ఎదుగుతూ వివిధ పోటీల్లో పాల్గొంటూ ప్రతిభను కనపరుస్తున్నారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతంలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గాను క్రీడా ప్రాంగణాలను ప్రారంభించింది. క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పించాలనే ఉద్దేశ్యంతో క్రీడా సామాగ్రిని సైతం క్రీడా ప్రాంగణాలకు సరఫరా చేసింది. ప్రస్తుతం గ్రామాల్లో గ్రామీణ క్రీడా ప్రాంగణాలు పూర్తి స్థాయిలో ఆచరణలో కార్యరూపం దాల్చకపోవడంతో నిరూపయోగంగా ఉంటున్నాయి. 2వ పేజీలో...



## మందులోళ్లు..
# మాయగాళ్లు!

- జనరిక్ మెడిసిన్స్‌కు బ్రాండెడ్ లేబుళ్ళు
- ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయాలు
- అనర్హులు ఫార్మాసిస్టులుగా చలామణి
- ఒకే లైసెన్స్‌పై పలు షాపుల ఏర్పాటు


2 లో..

**నల్లగొండ, ప్రభాతవార్త:** జిల్లాలో మెడికల్ మాఫియా చాప కింద నీరులా విస్తరిస్తోంది. వైద్య సేవలతో పోలిస్తే మందుల విక్రయాల ద్వారా అత్యధిక లాభాలు ఆర్జించే అవకాశం ఉండడంతో పెద్ద సంఖ్యలో షాపులు వెలిసాయి. కనీస విద్యార్హత లేకున్నా అనర్హులు ఫార్మాసిస్టులుగా చలామణి అవుతూ రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఒకే లైసెన్స్ ఆధారం చేసుకుని బినామి పేర్లతో మరికొన్ని షాపులు నెలకొల్పి సంబంధిత అధికారులను ఏమార్చే ప్రయత్నం చేస్తున్నారు.



## మహిళా ఉద్యోగుల పట్ల
# దూషణలు

- సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఆడియో సంభాషణ
- చర్యలకు సిద్ధమవుతున్న ఉన్నతాధికారులు



**గుండాల ప్రభాతవార్త:** మహిళా పంచాయతీ కార్యదర్శులను వేధిస్తున్నారన్న ఆరోపణలతో మండల పంచాయతీ అధికారి సస్పెండ్ గుర్హైన సంఘటన మరువక ముందే మరో అధికారి సంభాషణ సోషల్ మీడియాలో వెలుగులోకి రావడంతో గురువారం చర్చనియ అంశంగా మారింది. వివరాల్లోకి వెళితే గుండాల మండల పరిషత్ కార్యాలయం పనిచేసే ఇద్దరు ఉన్నతాధికారుల మధ్య జరిగిన ఆడియో సంభాషణలో ఎంపీడీఓ అసభ్య పదజాలంతో మహిళా పంచాయతీ కార్యదర్శులను దూషించినట్లు సోషల్ మీడియాలో ఆడియో సంభాషణ చక్కర్లు కొడుతున్న సంఘటన గురువారం మండలంలో కలకలం కలిగిస్తుంది.

వివరాలు 2 లో..

# నిరుపయోగంగా క్రీడాప్రాంగణాలు

**మొదటి పేజీ తరువాయి**

దీంతో పాలకుల లక్ష్యం దెబ్బతింటుంది. మంచి క్రీడాకారులను తయారు చేయాలనే సంకల్పం సైతం అమలుకు నోచని పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వమే క్రీడా ప్రాంగణాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు క్రీడాకారులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతము క్రీడా ప్రాంగణాల వద్ద బోర్డులు మాత్రమే దర్శనం ఇస్తున్నాయి. క్రీడా ప్రాంగణాలు మాత్రం నిరూపయోగంగా ఉండడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. పంపిణీ చేసిన క్రీడా సామాగ్రి ఆయా గ్రామపంచాయతీల్లో భద్రపరిచారు. ఉపయోగించకపోవడంతో క్రీడా సామాగ్రి సైతం నిరూపయోగంగా ఉంటుంది. నిర్వహణ బాధ్యతలు సైతం సక్రమంగా లేకపోవడంతో క్రీడా ప్రాంగణాల ఉద్దేశం నెరవేరడం లేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1740 గ్రామపంచాయతీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 475, నల్లగొండ జిల్లాలో 844, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు ఉన్నాయి. మొత్తంగా 1,740 గ్రామపంచాయతీలలో క్రీడాసామాగ్రిని అధికారులు పంపిణీ చేశారు. 2023 సెప్టెంబర్ మాసంలో క్రీడాసామాగ్రిని అందజేశారు. నిర్వహణలో భాగంగా మార్గదర్శకాలను జారీ చేయకపోవడంతో క్రీడాసామాగ్రి గ్రామపంచాయతీల్లో మూలుగుతున్నాయి. శాసనసభ ఎన్నికల ముందు హడావుడిగా క్రీడాప్రాంగణాలను ప్రారంభించి సామాగ్రిని అందజేశారు. నిర్వహణకు సంబంధించి మార్గదర్శకాలు జారీ చేయకపోవడంతో గత 5,6 మాసాలుగా క్రీడా పరికరాలు ఉపయోగంలోకి రావడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా క్రీడా ప్రాంగణాల నిర్వహణపై దృష్టి సారించిన దాఖలాలు కనిపించడం లేదు. ఆరు గ్యారెంటీల అమలుపై ఫోకస్ పెట్టిందే తప్ప క్రీడా ప్రాంగణాల విషయంలో అంతగ ఆలోచిస్తున్నట్లు లేదు. క్రీడా సామాగ్రి కిట్లు, వాలీబాల్, నెట్, క్రికెట్ కిట్టు, వ్యాయామం చేసే పరికరాలు, డంబెల్స్ వంటి సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కిట్లపై పర్యవేక్షణ కొరవడింది. క్రీడాకారులు ఆడుకోవాలని ఉత్సాహం ఉన్నప్పటికి నిర్వహణ లోపం కారణంగా వెనుకంజ వేయాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్ని గ్రామాల్లో సరిపడా స్థలం




లేక ప్రభుత్వ పాఠశాల ఆట స్థలంలోనే క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. ఏ గ్రామంలో అయితే పాఠశాలల్లో ఎక్కువగా క్రీడా స్థలం ఉందో అక్కడే హడావుడిగా క్రీడా ప్రాంగణాలు ప్రారంభించారు. మరికొన్ని గ్రామాల్లో గ్రామాల వెలుపల ప్రభుత్వ స్థలాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం సదరు ప్రాంగణాలు ముళ్ల చెట్లు, పిచ్చిమొక్కలతో దర్శనం ఇస్తున్నాయి. మున్సిపాలిటీలలో సైతం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. పట్టణాలు కావడంతో ప్రభుత్వ పాఠశాలల ఆట స్థలాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి బోర్డులు పెట్టారు. పర్యవేక్షణ కొరవడింది. గ్రామపంచాయతీ సర్పంచ్‌లు పదవిలో ఉన్నంత వరకు ఈ ప్రాంగణాల నిర్వహణ విషయంలో పట్టీపట్టనట్లుగానే ఉన్నారు. ప్రస్తుతం ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామపంచాయతీలు ఉన్నాయి. వివిధ రకాల అభివృద్ధి పనులను ప్రత్యేకాధికారులే పర్యవేక్షిస్తున్నారు. క్రీడా ప్రాంగణాల నిర్వహణ విషయంలో కూడా ప్రత్యేక అధికారులు చొరవ చూపాలని ప్రాంగణాలు ఉపయోగంలోకి వచ్చేలా చూడాలని పలువురు క్రీడాకారులు కోరుతున్నారు. లేనిపక్షంలో ప్రభుత్వం లక్ష్యం నెరవేరకపోగా క్రీడా ప్రాంగణాలు బోర్డులకే పరిమితం కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక దృష్టి సారించి క్రీడాకారులను ప్రోత్సహించాలని పలువురు కోరుతున్నారు.

# మహిళా ఉద్యోగుల పట్ల దూషణలు

**మొదటి పేజీ తరువాయి**

ఒక బాధ్యత గల అధికారి మహిళా పంచాయతీ కార్యదర్శుల పట్ల అనుచితంగా ప్రవర్తించరన్న ఆరోపణలు ఎదుర్కొంటూ సస్పెండ్ అయిన అధికార సంఘటన 24 గంటలు గడవక ముందే మరో అధికారి మహిళా పంచాయతీ కార్యదర్శులను బూతు పురాణాలతో తిట్టిన ఆడియో సోషల్ మీడియాలో వైరల్ వుతుంది. దీంతో వాస్తవంగా గుండాల మండలంలో చోటు చేసుకున్న వరుస సంఘటనలపై మరో మారు సమగ్ర విచారణ జరిపించేందుకు జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించినట్లు విశ్వసినీ వర్గాల ద్వారా తెలిసింది. ఇదిలా ఉండగా గతంలో కూడా మండలంలో పనిచేసే మహిళా పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్‌లో పనిచేసే ఉన్నతాధికారి ఒకరు తమకు తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నారని, ఏకంగా అప్పగి జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా తమ గోడును వెళ్ళబోసుకున్న సంఘటనలు సైతం లేకపోలేదు. గుండాల మండలంలో వరుస సంఘటన చోటు చేసుకుంటున్న సంఘటనలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపిస్తే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని, పేర్లు వెల్లడించడానికి నిరాకరించిన పలువురు అధికారులు ప్రభాతవార్తతో వాపోయారు. కాగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఆడియో వ్యవహారంపై ఎంపీడీఓ స్పందిస్తూ తన మాటలను టాపింగ్ చేస్తూ తన పరువుకు భంగం కలిగించేలా కూడిన సంభాషలను పోస్టింగ్ చేసిన వ్యక్తిపై న్యాయపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

# మందులోళ్లు.... మాయగాళ్లు

**(మొదటి పేజీ తరువాయి..)**

అర్హత లేని వారిని సిబ్బందిగా నియమిం చుకుని అరకొర జీతాలు చెల్లిస్తున్నారు. వైద్యుల ప్రిస్కిప్షన్‌తో సంబంధం లేకుండా నేరుగా ఔషధ విక్రయాలు జరుగుతున్నాయి. డాక్టర్లు సూచించిన బ్రాండెడ్ మందులను రోగులకు అందించాల్సి ఉండగా, తమ ఇష్టాను సారంగా నకిలీ కంపెనీలకు చెందిన మందులు అంటగడుతున్నారు. జనరల్ మెడిసిన్స్‌కు బ్రాండెడ్ లేబుళ్ళు అంటించి విక్రయాలు జరుపుతున్నా పట్టించుకునే నాధుడే లేడనే విమర్శలున్నాయి. కాలం చెల్లిన మందులను సైతం అంటగడుతున్న పర్యవేక్షించాల్సిన అధికారులు కార్యాలయాలకు, వివిధ కేసుల పేరుతో న్యాయస్థానాలకు హాజరవ్వడమే దినచర్యగా పెట్టుకు న్నారన్న విమర్శలున్నాయి. దీంతో తనిఖీలు చేసే వారు లేక మెడికల్ షాపుల యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అందిన కాడికి దోచు కుంటున్నారని పలువురు అంటున్నారు. నెలవారి మామూళ్ళ మత్తులో జోగుతున్నట్లు చర్చ జరుగుతుంది. రూపాయి పెట్టుబడికి పది రూపాయలు లాభాలు అర్జిస్తు కూడా పలు అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వానికి సైతం చెల్లించాల్సిన పన్నులకు ఎగనామం పెడుతున్నారు. పేషంట్లకు తక్కువ ధర ఉన్న జనరిక్ మందులను ఇచ్చి, ఎక్కువ ధరతో కూడిన బ్రాండెడ్ ఔషధాలు ఇచ్చినట్లుగా రికార్డులు సమర్పిస్తున్నారు. ఏ రోగికి ఏ మందులు ఇస్తున్నారో, పరికరాలు అందిస్తున్నారో, ఖరీదు, చెల్లింపులు తదితర వివ రాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాల్సి ఉండగా పొరపాటున కూడా ఆ విధంగా చేయడం లేదు. తద్వారా ఐటి ఎగవేతకు మార్గం సుగమం చేసు కుంటున్నారు. ఈ రకంగా అప్పనంగా కోట్లాది రూపాయలు అడ్డగోలు గా దోచుకుంటూ అటు ప్రజలకు ఇటు పాలకులను మోసం చేస్తున్న పట్టిం చుకోవాల్సిన అధికారులే నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరి స్తున్నారు. ఇక డాక్టర్లతో అనుబంధంగా ఉండే షాపుల దందా మరో రేంజ్‌లో ఉం టుంది. ముందుగానే ఆయా వైద్యులతో కుమ్మకై అవసరం ఉన్న లేకున్నా తమ వద్దకు వచ్చే పేషంట్లకు ఇష్టం వచ్చినట్లుగా మందులు రాయాల్సిందిగా అగ్రిమెంట్ చేసుకుంటారు. రోజు లేదా,నెల వారి కమీషన్లు సంబంధిత డాక్టర్లకు ముట్ట చెబుతూ పండుగలు,పబ్బాలకు ఖరీదైన బహుమతులు ఇస్తూ పబ్బం గడుపుకుంటున్నారని బలమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో జరుగుతున్న మెడికల్ మాయా జాలంపై దృష్టి సారించి ఈ ముసుగులో జరుగుతున్న అక్రమాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి వారి ఆగడాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఏసీబీ వలలో కొండమల్లేపల్లి ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి





**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 8:** భూమి పట్టా మార్పిడి విషయంలో మండల పరిధిలోని కేశ్యతండా గ్రామానికి చెందిన బాణావత్ లచ్చు అనే యువరైతు వద్ద నుండి రూ.30వేలు లంచం తీసుకుంటూ గురువారం కొండమల్లేపల్లి ఆర్ఐ పల్లా శ్రీనివాస్‌రెడ్డి దేవరకొండలోని డిండి ఎక్స్‌రోడ్డు వద్ద ఏసీబీ బృందానికి పట్టుబడినట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఏసీబీ డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. ఏసీబీ డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం బాణావత్ లచ్చు వారి పెద్దమ్మ పెద్దనాన మరణించడంతో వారి ఇద్దరి కుమార్తెల పూర్తి అంగీకారంతో కోల్‌ముంతల్‌పహాడ్ గ్రామ సర్వేనెంబర్ 63/4లోని ఒక ఎకరం వారసత్వ పట్టా మార్పిడి లచ్చు తన పేరు మీదికి చేయమని ఆర్ఐని ఒక వారం రోజుల క్రితం అడగగా రూ.30వేలు డిమాండ్ చేశాడని అన్నారు. రైతు లచ్చు ఏసీబీ డిఎస్పీకి ఫిర్యాదు చేయడంతో అన్ని సాక్షాధారాలతో గురువారం మధ్యాహ్నం దేవరకొండలో పట్టుకుని కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయానికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ఎవరయిన లంచం అడిగితే తమకు నేరుగా 9154388918 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని అన్నారు.




## సీఎం రేవంత్‌రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి:

**తుంగతుర్తి, ఫిబ్రవరి 8:**

నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్‌లు చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని మాజీ మంత్రి ఆర్ టిఆర్ నివాసంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గత పది సంవత్సరాలు రాష్ట్రాన్ని బీఆర్ఎస్ నాయకులు లూటీ చేసి అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీ వారిదేనని, ఓటమిని జీర్ణించుకోలేకనే ఇలాంటి విమర్శలు చేస్తున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి మాజీ మంత్రి జగదీష్‌రెడ్డికి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌లకు లేదన్నారు. వారు చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పి వెనక్కి తీసుకోవాలని, లేని యెడల నియోజకవర్గంలో వారిని తిరగనియ్యమని హెచ్చరించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్‌రావు, ఒరుగంటి సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ కొండ రాజు, జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ కొండ రాజు, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పుల రాంబాబు, నియోజకవర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ రామడుగు నవీన్, నాయకులు కుంచాల ప్రవీణ్‌రెడ్డి, మండల మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి అబ్దుల్, అకినపల్లి నరేష్, గుగులోతు భాస్కర్, దేవరపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత చదువుతో పాటు క్రీడాలలో రాణించాలి....

-మేడారం గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించిన

-కాం గ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్‌రెడ్డి

పెద్దఅడిశర్లపల్లి,పిబ్రవరి08,ప్రభాతవార్త: యువత విద్యార్థి దశ నుండే చదువుతో పాటు ఆటల పోటీలలో కుడా రాణిం చాలని, క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసానికి ఏంతగానో దోహదపడుతాయని కాం గ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్‌రెడ్డి అన్నారు, పిఏపల్లి మండలంలోని మేడారం గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను సందర్భంగా గురువారం నాడు మేడారం గ్రామంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు, ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు,అంతే కాకుండా క్రీడలు మానసిక ఒత్తిడి తగ్గించడంతో పాటు శారీరక దృఢత్వం పెంపొందడంతో పాటు వ్యక్తుల మద్య స్నేహపూర్వకమైన సంబంధాలు ఏర్పాడుతాయని అన్నారు, క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడుతాయని అన్నారు, యువత పోటీలలో గెలుపు ఓటములను సమానంగా తీసుకొని స్నేహ పూర్వకమైన సంబంధాలు పెంపొందించుకుని క్రీడా స్ఫూర్తిని



ప్రదర్శించాలని ఆయన సూచించారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు వీరబోయిన ఎల్లయ్యయాదవ్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు బోడియానాయక్, మాజీ ఎంపీపీ తేరా సత్యానారయణరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్మటి సతీష్‌రెడ్డి,సింగం వెంకటేశ్వర్లు,దర్మపురం శ్రీనివాసులు,రమావత్ చిరంజీవి,కోర్ర బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# లారీలు ఢీకొట్టిన ఘటన...

## -ఒకరికి స్వల్పగాయలు

పెద్దఅడిశర్లపల్లి,పిబ్రవరి08,ప్రభాతవార్త:



మండలంలోని కోదాడ-జడ్చర్ల ప్రధాన రహదారిపై దుబ్బతండా గ్రామ సమీపంలో లారీలు ఢీకొట్టిన ఘటనలో ఒకరికి స్వల్పగాయలు ఆయన సంఘటన మండలంలో గురువారం ఉదయం చోటుచేసుకుంది,గుడిపల్లి పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ప్రమాదావశాత్తు మూడు లారీలు ఢీ కోన ఘటనలో ఒకరికి స్వల్ప గాయలు అయినట్లు ఆయన తెలిపారు,సంఘటన సంబందించి ఎలాంటి ఫిర్యాదులు అందులేదు అని ఎస్ఐ రంజిత్‌రెడ్డి తెలిపారు.

# ఛలో నల్లగొండను జయప్రదం చేయాలిః మాజీ ఎమ్మెల్యేలు సురేందర్, భగత్

హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 8: ఈనెల 13వ తేదీన జరిగే ఛలో నల్లగొండ కేసీఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యేలు జాజుల సురేందర్, నోముల భగత్ పిలుపునిచ్చారు. గురువారం హాలియాలో మాజీ ఎమ్మెల్యే భగత్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారుమాట్లాడుతూ ఏదైతే కొట్లాడి



తెచ్చుఉన్న తెలంగాణ నీళ్ళ, నిధ/లు, నియామకాలతో తెలంగాణ ఏర్పడితే కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కేందర ప్రభుత్వానికి అప్పచెప్తూ నిర్ణయం తీసుకోవడంతో తెలంగాణ రైతాంగాని, ముఖ్యంగా నల్లగొండ జిల్లా రైతులను వెన్ను విరిచే విధంగా ఉందని అవేదన వ్యక్తం చేశారు. 13వ తేదీన జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఛలో నల్లగొండ పోస్టర్లను అవిష్కరించారు. కార్యక్రమంలో రాంచందర్‌నాయక్, ఇరిగి పెద్దులు, బొల్లం జయమ్మ, కూరాకుల వెంకటేశ్వర్లు, రవినాయక్, పిడిగ నాగయ్య, తాటి సత్యపాల్, పగిళ్ల సైదులు, గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, నల్లగొండ సుధాకర్, వడ్డే సతీష్‌రెడ్డి, మెరుగు రామలింగయ్య, కళావతి, మాధవి, సురభి రాంబాబు, మాతాంగి కాశయ్య, బందిలి సైదులు, రాములు, అవుల లింగయ్య, గడ్డం రమణ, సుశీల్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, కొండల్, నాగరాజు, రవీందర్, యాదగిరిరెడ్డి, కృష్ణయ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువత మేలుకో, డ్రగ్స్‌ని తరిమేద్దాం : ఎస్ఐ లోకేష్

మునగాల ప్రభాతవార్త:



మాదక ద్రవ్యాలకు నేటి యువత ఎక్కువ శాతం బానిసై బంగారు భవిష్యత్తును నశింప చేస్తున్న డ్రగ్స్‌ని తరిమేద్దాం, విజయాన్ని సాధిద్దాం అనే ముఖ్య ఉద్దేశంతో గురువారం మునగాల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతకు, గ్రామస్తులకు అవగాహన కల్పించేందుకు కరపత్రాలను ఎస్ఐ లోకేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. డ్రగ్స్ మానవ శరీర అవయాలకు మిక్కిలి హాని కలిగించే పదార్థాలు అత్యంత ప్రమాదకరమైన వ్యసనమని, నేటి యువత చెడు మార్గాలలో నడిపిస్తున్న డ్రగ్స్ వినియోగం తరిమికొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ చెవుల లక్ష్మయ్య, ఏఎస్ఐ మన్సూర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌ను అనర్హులుగా ప్రకటించాలి

హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 8: హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌ను అనర్హులుగా ప్రకటించాలని మున్సిపాలిటీకి చెందినకొంత మంది వార్డు కౌన్సిలర్లు గురువారం జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్బంగా వార్డు కౌన్సిలర్లు మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీ ఏర్పడి 4 సంవత్సరాలు అయినా కానీ పట్టణంలో ఏమాత్రం అభివృద్ధి జరగలేదన్నారు. హాలియా మున్సిపాలిటీలో డ్రైనేజీ, మంచినీటి సమస్యలు అన్ని వార్డులలో ప్రధానంగా ఉన్నాయన్నారు. మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వ్యక్తిగత కారణాలతో ఉన్నందున మున్సిపాలిటీ నందు సమావేశాలు ఏర్పాటు చేయక సుమారు 4నెలల అయిందని, సాధారణంగా ప్రతి నెల మున్సిపాల్ సమావేశం ఏర్పాటు చేయాలని, దీనివల్ల మున్సిపాల్ జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయనందున ఎక్కడి సమస్యలు అక్కడే ఉండి ఖలన మొత్తం అస్థవ్యస్థమైందని వినతి పత్రంలో పేర్కొన్నారు. వెంటనే మున్సిపాల్ చైర్‌పర్సన్‌ను అనర్హులుగా ప్రకటించాలని వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం



అందజేసిన వారిలో 3వ వార్డు కౌన్సిలర్ అన్నెపాక శ్రీనివాస్, 6వ వార్డు గౌని సుధారాణిరాజారమేష్‌యాదవ్, 7వ వార్డు పిల్లి చంద్రకళ అంజనేయులు, 8వ వార్డు దీపావత్ ప్రసాద్‌నాయక్, 9వ వార్డు తక్కెళ్లపల్లి ఎల్లమ్మ తదితరులు ఉన్నారు.

# మేకల దొంగతనం

మర్రిగూడ,8ఫిబ్రవరి,ప్రభాతవార్త: మండలంలోని శివన్న గూడెం గ్రామంలో రైతు ఇంట్లో మేకలు అపహరణకు గురయ్యాయి. స్థానిక ఎస్ఐ కె.రంగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మర్రిగూడె మండలం శివన్న గూడెం గ్రామానికి చెందిన పల్లె ఆంజనేయులు వృత్తి రీత్యా మేకలు పెంచుతున్నాడు. ఈ క్రమంలో బుధవారం మేకలను బయట మేపడానికి తీసుకెళ్లి తీరిగి ఇంటికి తీసుకువచ్చి ఇంటి వద్ద వాటిని కట్టేశాడు. గురువారం ఉదయం 2 మేకలు కనిపించలేదు.,చుట్టు పక్కల వెతికినా కనిపంచకపోవడంతో మేకలు అపహరణకు గురైనట్లు గుర్తించారు.దీంతో తన మేకలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని పల్లె ఆంజనేయులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ రంగారెడ్డి తెలిపారు.

# మినీ మునిసిపల్ కార్యాలయంలో నిరసన

కాజీపేట, ప్రభాతవార్త: కాజీపేట మినీ మునిసిపల్ కార్యాలయంలో బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం ఆధ్వర్యంలో గురు వారం పలువురు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రామలింగం మాట్లా డుతూ నగరపాల సంస్థ పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని ఆరో పించారు. కాజీపేటలోని అన్ని డివిజన్లలో కుక్కలు స్వైర విహారం చేస్తూ దాడులతో గాయపరుస్తున్నా పట్టించుకునేవారు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కోతులు గుంపులు గుంపులుగా సంచరిస్తూ ఇళ్లలోకి చొరబడు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.కుక్కల, కోతుల దాడుల్లో గాయ పడిన వారిన ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబయ్య, హాలీం, మణికుమార్, నాగరాజు పాల్గొన్నారు.

# సాగర్‌ను సందర్శించిన విశ్వవిద్యాలయం స్కాలర్స్

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త: మహాయాన బౌదనద నిలయమైన చారిత్రక ప్రాముఖ్యత కలిగిన నాగార్జునసాగర్‌ను గురువారం సోమయ్య విశ్వవిద్యాలయ స్కాలర్స్ తెలంగాణ రాష్ట్ర టూరిజం, యూత్ సర్వీసెస్ పురావస్తు శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ, రామయ్యర్ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో సందర్శించారు. మహారాష్ట్ర ముంబైలోని సోమయ్య విశ్వవిద్యాలయ రిసెర్చ్ స్కాలర్స్ పురాతన బౌద్ధ జైన, హిందూ శిల్పకళలపై తెలంగాణరాష్ట్రంలోని పలు ప్రాంతాలలో పర్యటిస్తున్నారు. దీనిలో భాగంగా వీరు తెలంగాణ రాష్ట్రంలోని వారసత్వ సంపద అభివృద్ధిలో భాగంగా పురావస్తు శాఖతో సంయుక్తంగా పరిశోధకులు



తవ్వకాలు జరిపే పరిశోదాత్మక ప్రక్రియలో భాగస్వామ్యం అవటానికి ఇటీవల ఒప్పందం చేసుకున్నారు. దీనిలో భాగంగానే రాష్ట్రంలోని బౌద్ధ శిల్పాలపై పరిశోధన పర్యటనలో భాగంగా, ఫణిగిరి, గాజులబండ మొదలగు బౌద్ధ ప్రాంతాలను సందర్శించి బుధవారం నాగార్జునసాగర్ చేరుకున్నారు. గురువారం నాడు అంతర్జాతీయ ప్రమాణాలతో నాగార్జునసాగర్‌లో నిర్మించిన బుద్ధవనం ప్రాజెక్టును సందర్శించి అధ్యయనం చేశారు. అనంతరం వీరు నాగార్జునకొండ మ్యూజియంని సందర్శించారు. వీరితోపాటు రాష్ట్ర పురావస్తు శాఖ డిప్యూటీ డైరక్టర్ నాగరాజు, అసిస్టెంట్ డైరక్టర్ మల్లు నాయక్,రిటైర్డ్ డిప్యూటీ డైరక్టర్ పద్మనాభచారి, స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## కల్లు గీత కార్మికులకు రక్షణ కల్పించండి

*నడిగూడెం, ప్రభాతవార్త :*



కల్లుగీత కార్మికులకు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని రత్నవరం గ్రామంలో గురువారం సేఫ్టీమోకుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కల్లుగీత కార్మికులు తాటిచెట్లపై నుండి కింద పడకుండా ప్రమాదాలు చోటుచేసుకోకుండా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. సేఫ్టీ మోకులు ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా వృత్తిపరంగా ప్రమాదం జరిగి మృతిచెందిన కల్లుగీత కార్మికుల కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా నెల రోజుల్లోపు ఇవ్వాలని, మెడికల్ బోర్డ్ నిబంధన తొలగించాలని అన్నారు. ఖాళీ కార్పోరేషన్‌కు రూ.5వేల కోట్లు బడ్జెట్ కేటాయించి గీత కార్మికుల ఉపాధి మెరుగు పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, గోపయ్య, నర్సయ్య, రామచంద్రయ్య, లింగయ్య, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలి

*నడిగూడెం, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :*



నాగార్జున సాగర్ ప్రాజెక్టులో అంతర్భాగమైన ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు ఎనుగుల వీరాంజనేయులు కోరారు. గత ప్రభుత్వాలు ఎత్తిపోతల పథకాలను నిర్వహిస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడంతో లక్షల ఎకరాల సాగుభూమి బీడు భూములుగా మారాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సాగర్ ఎడమ కాలువపై ఉన్న ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. ఎడమ కాలువలపై ఉన్న లిఫ్టుల ద్వారా చెరువులను నింపి వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలన్నారు.

## అర్హులందరికి రేషన్‌కార్డులు ఇవ్వాలి

*నడిగూడెం, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :*

మండలంలో ఎంతోమంది అర్హులు రేషన్‌కార్డులకు దరఖాస్తులు చేసుకున్నందున ప్రభుత్వం వెంటనే అందజేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీల అమలుకు ప్రభుత్వం రేషన్‌కార్డులను ప్రామాణికంగా తీసుకోవడంతో నిజమైన అర్హులు లబ్ధిపొందలేకపోతున్నారని అన్నారు. గృహలక్ష్మి పథకం అమలుకు గ్రామాల్లో గత కొన్ని రోజులుగా వినియోగదారుల నుండి రేషన్, ఆధార్‌కార్డ్ నెంబర్లు, మొబైల్ నెంబర్లు, విద్యుత్ శాఖ సిబ్బంది సేకరిస్తుండడంతో రేషన్‌కార్డులు లేని ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలు అందేలా అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు అందజేయాలని శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## భారత్‌బంద్‌ను జయప్రదం చేయండి

*నడిగూడెం, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :*



ఈ నెల 16న జరిగే గ్రామీణ భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. మండలంలోని బృందావనపురం, వేణుగోపాలపురం, సిరిపురం, వల్లాపురం, గ్రామాలలో గురువారము ప్రచారం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. పనికి తగిన వేతనాలు, పనిగంటలు అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు లింగరాజు, శ్రీనివాస్, హుస్సేన్, ఆసీఫ్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 11న ప్రవేశ పరీక్ష

*నడిగూడెం, ప్రభాతవార్త :*

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 2024 -25 విద్యాసంవత్సరంలో 5వ తరగతిలో ప్రవేశానికి గాను ఈ నెల 11న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సీ.హెచ్.ధనవిజయలక్ష్మి తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని అన్నారు. హాల్ టిక్కెట్స్ సొసైటీ వెబ్‌సైట్‌లో డైన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్లను ఉంచినందున డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షకు హాజరు కావాలన్నారు. ఒక గంట ముందుగా విద్యార్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించనున్నట్లు తెలిపారు.

## విశ్వకర్మయోజన పథకాన్ని వినియోగించుకోవాలి

*నడిగూడెం, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :*

మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పల్లెకుపోదాం కార్యక్రమంలో భాగంగా ప్రచారం చేపట్టారు. మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ మాట్లాడుతూ .. లేబర్ కార్డ్, ఈ శ్రామిక కార్డు ఉపయోగాలను తెలియజేశారు. కులవృత్తులు, చేతివృత్తులపై ఉపాధి కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మయోజన పథకాన్ని ప్రవేశపెట్టినందున దరఖాస్తులు చేసుకుని వినియోగించుకోవాలన్నారు. దేశ అంతర్గత భద్రత, బాహ్య భద్రత, సాంస్కృతిక పునరుద్ధరణ, విదేశాలలో భారతదేశ గౌరవాన్ని పెంపొందించిన ఘనత బీజేపీదని అన్నారు. జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు లతీఫ్, మేకల నాగరాజు, బాలకృష్ణ, వెంకన్న, ప్రసాద్, సైదులు, సుభాని, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణమండప నిర్మాణానికి విరాళం

*నడిగూడెం, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన నడిగూడెం శ్రీకోదండ రామస్వామి ఆలయ పరిధిలో శ్రీసీతారామకళ్యాణ మండప నిర్మాణానికి గాను దాతలు ముందుకు వచ్చి గురువారం విరాళం ప్రకటించారు. నడిగూడెం గ్రామానికి చెందిన వందనపు మోహన్‌రావు, సూర్యకళ దంపతులు రూ.50,116లను విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు సూర్యప్రకాషరావు, అప్పారావు, దయాకర్, తెలిపారు. అదేవిధంగా పెండెం శ్రీనివాస్ జ్ఞాపకార్థం ఆయన సతీమణి శ్రీకళ 50 కట్టల సిమెంట్‌ను విరాళంగా ప్రకటించారు. అదేవిధంగా వరంగల్‌కు చెందిన లక్ష్మణరావు అనురాధ దంపతులు 100 సిమెంట్ కట్టలను విరాళంగా ప్రకటించినట్లు నిర్మాణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరత్నం, కే.వెంకటేశ్వర్లు తెలిపారు.దాతలను అభినందించారు. దాతలు ముందుకు వచ్చి కళ్యాణమండప నిర్మాణానికి సహకరించాలని కోరారు.

## దివ్యాంగులకు అధిక నిధులు కేటాయించాలి

*మునగాల ప్రభాతవార్త:*



బడ్జెట్‌లో దివ్యాంగులకు అధిక నిధులు కేటాయించాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు భారత దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ విజ్ఞప్తి చేశారు. బడ్జెట్‌లో దివ్యాంగులకు భరోసా కల్పించేలా నిధులు కేటాయించకుంటే బడ్జెట్ మంత్రి ఇంటిని ముట్టడిస్తామని మునగాల మండలం తిమ్మారెడ్డి గూడెంలో నిర్వహించిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఉద్ఘాటించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి చిత్తశుద్ధి ఉంటే గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీల కోసం నల్లగొండ సీటును త్యాగం చేస్తానని చెప్పారని, మంత్రికి దివ్యాంగుల సమాజంపై చిత్తశుద్ధి ఉంటే దివ్యాంగుల జిల్లాగా పేరుపొందిన ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న భువనగిరి నల్లగొండ అసెంబ్లీ స్థానాలను దివ్యాంగులకు కేటాయించేలా కాంగ్రెస్ అధిష్టానంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. సంఘం మునగాల మండల అధ్యక్షుడు మదన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర గోపి యాదవ్, తిమ్మారెడ్డి గూడెం మాజీ సర్పంచ్ సోమిరెడ్డి సైదిరెడ్డి, సంఘం నాయకులు బలుపూనూరి శ్రీనివాస్ రెడ్డి, తిమ్మరెడ్డి ఏసు రెడ్డి, ఎర్ర నాగలక్ష్మి, కేతిరెడ్డి పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## సిటీ యూనియన్ బ్యాంక్ ప్రారంభం

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించి వారి నమ్మకం, విశ్వాసం పొందాలని కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, వర్తక సంఘం అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావులు అన్నారు. గురువారం కోదాడ పట్టణం లోని హుజూర్ నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సిటీ యూనియన్ బ్యాంకు 777వ శాఖను సంస్థ చీఫ్ మేనేజర్ మోహన సుంద రం, తెలంగాణ రీజనల్ మేనేజర్ నరేష్‌తో కలిసి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. గత 120 సంవత్సరాల నుండి దేశవ్యాప్తంగా 777 శాఖలను కలిగిన సిటీ యూనియన్ బ్యాంక్ ప్రజలకు నమ్మకమైన సేవలు అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ బ్రాంచ్ మేనేజర్ సత్యకుమార్, ఖమ్మం సీనియర్ మేనేజర్ రమేష్, విజయ్ కుమార్, సూర్యాపేట బ్రాంచ్ మేనేజర్ సందీప్ కుమార్, నల్లగొండ మేనేజర్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తమ్మినేని ఆశయాలను సాధిద్దాం

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



కోదాడ మున్సిపల్ పరిధిలోని తమ్మర గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు తమ్మినేని సత్యనారాయణ ఆశయాలను సాధిద్దామని ఏఐటియు గుసి ప్రాంతీయ నాయకులు పోతురాజు సత్యనారాయణ, జీవి రాజు పిలుపునిచ్చారు. గురువారం తమ్మర గ్రామంలో ఉన్న స్థూపం వద్ద కుటుంబ సభ్యులు తమ్మినేని సరోజినమ్మ, రమేష్ ఆధ్వర్యంలో తమ్మినేని సత్యం 18వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్థానిక వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకులు సామినేని నరేష్, పోతురాజు సత్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి వార్డు కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోతురాజు సత్యనారాయణ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మాతంగి ప్రసాదు నాయకులు కొండ కోటేశ్వరరావు, నిడిగొండ రామకృష్ణ, మాతంగి గాంధీ, బత్తినేని శ్రీనివాసరావు, నిడిగొండ శ్రీను, ఎర్ర లక్ష్మీనారాయణ, మందిరపు బిక్షమయ్య, ఎర్ర సత్యం, గోవిందరావు, సర్వయ్య, ఎస్‌కే.మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి: సిఐటియు

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు పరం చేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి కార్మిక వర్గం తగిన బుద్ధి చెప్పాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు కార్మికులకు పిలుపు నిచ్చారు. కోదాడ పట్టణంలో ఈనెల 16న జరుగు దేశ వ్యాప్త సమ్మె నోటీసును మున్సిపల్ కమీషనర్ వెంకటేష్ నాయక్‌కి గురువారం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్పీల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రమీల రాజ్యలక్ష్మి, అరుణాంజలి, అరుణ, రాణి, దుర్గ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ మీటర్స్ రీడర్స్‌లను ఆర్టిజన్లుగా గుర్తించాలి

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 08, (ప్రభాతవార్త):
విద్యుత్ శాఖలో పనిచేస్తున్న మీటర్ రీడర్స్‌లను ఆర్టిజన్లుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ గురువారం పట్టణంలోని ఎస్ఈ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ కార్మికులు ఆందోళన చేపట్టారు. గత 20 సంవత్సరాలుగా విద్యుత్‌శాఖలో కాంట్రాక్టర్ ద్వారా 1వ తేది నుంచి 15వ తేది వరకు మీటర్ రీడింగ్ తీస్తున్నామని ఉద్యోగ భద్రత కల్పించాలని కొంతకాలంగా ప్రభుత్వానికి వేడుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్ మీటర్స్ రీడర్స్ యూనియన్ జిల్లా ఇంచార్జి మేడి యాదగిరి మాట్లాడుతూ పీసు రేటు విధానం రద్దు చేయాలని నెలవారి పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈపిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను యజమాన్యమే చెల్లించాలని, మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియా సౌకర్యం కల్పించాలని కోరారు. నెలలో ఒక కార్మికుడు రూ. 1500 నుండి 3000 కనెక్షలకు రీడింగ్ తీస్తున్నామని అందుకు ఒక్కొక్క కార్మికుడికి రూ. 5.30 మాత్రమే కాంట్రాక్టర్ చెల్లిస్తున్నారని, అందులో జీఎస్‌టి ఈపిఎఫ్, ఈఎస్ఐ చెల్లింపులతో పాటు రీడింగ్ పేపర్ రోల్స్ కూడా వారిచే వేతనం నుంచే కొనుగోలు చేయవలసి వస్తుందని నెలకు రూ. 4000 కూడా తమకు



గిట్టుబాటు కావడం లేదని మీటర్ రీడింగ్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమకు న్యాయం చేసేంతవరకు ఆందోళన విరమించే ప్రసక్తి లేదని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్స్ రీడర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాంచనపల్లి కిరణ్, కొత్త వెంకన్న, జిల్లా కోశాధికారి ఫన్నీచంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు శివశంకర్, కుశలయ్య, తిరుపతయ్య, యాదయ్య, బాలకృష్ణ, జె. అనిల్, సైదులు, దిలీప్‌కుమార్, వెంకన్న, రాము, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో జలాధివాసం

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 08, (ప్రభాతవార్త):



ఈనెల 9వ తేదిన నల్లగొండ పట్టణంలోని పాతబస్తి హనుమాన్ నగర్‌లో నూతనంగా నిర్మాణం చేస్తున్న శ్రీ అభయాంజనేయ దేవస్థానంలో సాయంత్రం నాలుగు గంటల నుండి ఏడు గంటల వరకు జలాధివాసం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు దేవులపల్లి నాగరాజు శర్మ తెలిపారు. నాలుగు రోజుల పూజా కార్యక్రమంలో భాగంగా గురువారం గోపూజ, గణపతి పూజా, పుణ్యాహవచనం,పంచగవ్యప్రాశన, ఋత్విక్ వరణం దీక్షాధారణ మాతృకా పూజనం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఒక్క హిందూ కుటుంబం నుండి నీళ్ళు, పంచామృతాలు తీసుకొని వచ్చి వారి స్వహస్తాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించాలని అర్చకులు దేవుపల్లి నాగరాజు శర్మ తెలియజేశారు. పూజా కార్యక్రమంలో ముఖ్య అర్చకులు దేవుపల్లి నాగరాజుశర్మ మద్దులూరి శ్రీనివాసశర్మ శాశ్వత అధ్యక్షులు వేయనపల్లి లక్ష్మణరావు ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు బైరవని రాజయ్య, ఉపాధ్యక్షులు వీరెల్లిచంద్రశేఖర్, ఆలయ నిర్మాణం కమిటి కార్యదర్శి బండారు ప్రసాద్, సభ్యులు గార్లపాటి వెంకటయ్య, ఇటికాల కృష్ణయ్య, రేవల్లి కాశమ్మ, రావిరాల వెంకట్, నున్నరి రామిరెడ్డి, బొడ్డుపల్లి సతీష్, సిరుగుల్లా యాదగిరి, గుండెబోయిన వెంకన్న, దాసోజు యాదగిరి, దేవాలయ నిర్మాణ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## బంజారా సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా భాస్కర్‌నాయక్

హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 8:




అల్ ఇండియా బంజారా సేవా సంఘం నాగార్జున సాగర్ నియోజకవర్గ నూతన అధ్యక్షుడిగా ధనావత్ భాస్కర్‌నాయక్‌ను గురువారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈసందర్భంగా భాస్కర్‌నాయక్ మాట్లాడుతూ శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ జయంతిని సాగర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించు కోవాలన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని కోరారు. సాగర్ నియోజకవర్గంలో మిగితా కమిటీని త్వరలోనే ఏర్పాటు చేస్తానని బంజా రులకు నిరంతరం అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావతన బాబురావునాయక్, రాష్ట్ర ఉపాధ్యాక్షులు అంగోతు భగవాన్‌నాయక్, రాష్ట్ర బంజారా సీనియర్ నాయకులు రమావత్ శంకర్‌నాయక్, నియోజకవర్గ నాయకులు కేతావత్ బిక్షనాయక్, బాణావత్ సక్రునాయక్ పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేసిన మున్సిపల్ చైర్మన్

చిట్యాల, ఫిబ్రవరి 08, (ప్రభాతవార్త):



మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డుకు చెందిన నూనె శ్రీనివాస్ అనారోగ్య కారణంగా హాస్పిటల్ చికిత్స పొంది, ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నాడు. శ్రీనివాస్‌ను గురువారం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి అమరేందర్‌రెడ్డి, పోషబోయిన నరసింహా, గంటా శ్రీనివాస్‌రెడ్డి, రెముడాల గట్టయ్య, నూనె నగేష్, గాలి లక్ష్మీనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త
నల్లగొండ నూతన మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన బుర్రి శ్రీనివాస్‌ను ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు నార్కట్‌పల్లి ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజి సర్పంచ్ పుల్లెంల అచ్చాలు గౌడ్, మాజి మండల పార్టీ అధ్యక్షుడు సట్టు సత్తయ్య తదితర నాయకులు గురువారం ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



## వైద్యఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం

అనంతగిరి ప్రభాతవార్త:



అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామానికి చెందిన అంగన్వాడీ కేంద్రంలో ఇటీవల పప్పు కుక్కర్ పేలడంతో నీలం అభినవ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వైద్యుల సూచన మేరకు హైదరాబాదులోని రెయిన్‌బో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తీవ్ర గాయాలైన అభినవ్‌కు లక్షల్లో ఖర్చు కావడంతో విషయం తెలుసుకున్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వెంటనే మండలం నాయకులకు ఆదేశాలు జారీ చేసి అభినవ్‌కు అండగా నిలవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్పందించిన అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి నాయకులతో కలిసి అభినవ్ కుటుంబానికి రూ.20వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఇంకా ఏమైనా వైద్య ఖర్చుల నిమిత్తం అవసరం ఉన్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డితో మాట్లాడి మెరుగైన వ్యైదం అందించేందుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామా నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, మండల యూత్ అధ్యక్షులు నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

-అనంతగిరి ఎస్ఐ అనిల్ రెడ్డి

అనంతగిరి ప్రభాతవార్త:



రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా వాహనదారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అనంతగిరి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం.అనిల్ రెడ్డి రోడ్డు ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా గురువారం శాంతినగర్ కోదాడ హైవేపై ఆటో డ్రైవర్లకు ప్రయాణికులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లు వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులను యూనిఫామ్ తప్పనిసరిగా కలిగి ఉండాలని అన్నారు. వాహనాలను వేగంగా నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుందని, పరిమితికి మించి వేగంగా నడపవద్దని అన్నారు. నిబంధనలు పాటించని వారికి జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా పడే అవకాశాలు ఉన్నాయి అన్నారు.

## ప్రమాదవశాత్తు వరిగడ్డి వాము దగ్ధం

కోదాడ రూరల్,(ప్రభాతవార్త:



పట్టణ పరిధిలోని గణేష్ నగర్ 18వ వార్డులో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని వరిగడ్డ వాము దగ్ధమైంది. అదే వార్డుకు చెందిన పాడి రైతు మండగడప. లక్ష్మీ నరసమ్మ పాల వ్యాపారంపైనే ఆధారపడి జీవనం సాగిస్తుంది. గేదెల కొరకు రూ.50వేల ఖర్చు చేసి వరిగడ్డి కొనుగోలు చేసింది. విషయం తెలుసుకున్న స్థానిక వార్డు కౌన్సిలర్ కర్రి శివ, సుబ్బారావు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చినప్పటికీ వరిగడ్డి పూర్తిగా కాలిపోయింది. వరిగడ్డి విలువ రూ.50వేలు ఉంటుందని, ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధిత రైతు మండగడప లక్ష్మీనరసమ్మ కోరారు.

# కార్మికుల సమ్మె భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

..సిఐటియు

**చండూరు,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక ,రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల16న నిర్వహించనున్న దేశవ్యాపనత సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయగౌడ్ అన్నారు. గురువారం చండూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సమ్మె నోటీసును చండూరు మండల పరిషత్ సూపరిండెంట్ మనోహర్,ఎంపివో స్వరూపారాణికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని నరేంద్రమోడి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు కట్టు బానిసలుగా పనిచేస్తూ కార్మిక ప్రజా వ్యతిరేక చట్టాలను చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కార్పోరేట్‌లకు అప్పజెబుతున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ తీరుపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 16 సమ్మె జయప్రదం కోసం అన్ని యూనియన్‌లు సమావేశాలు, కరపత్రాల పంపిణి, సంతకాల సేకరణ



,ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు మొగుదాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నాంపల్లి శంకర్, మండల ప్రధాన కార్యదర్శి ముంత వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సన్నాహక సమావేశాలను విజయవంతం చేయాలి

....మాజి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

**మర్రిగూడ,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

కృష్ణా నదీ జలాల ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం కెఆర్ఎంబికి అప్పగించే చర్యలను నిరసిస్తూ ఈ నెల 13న నల్లగొండ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభను తలపెట్టిందని మాజి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం 10గంటలకు సంస్థాన్ నారాయణ పురం పుట్టపాక ఫంక్షన్ హాల్‌లో మద్యాహ్నం 12 గంటలకు చండూరులోని భవాని ఫంక్షన్ హాల్‌లో, మద్యాహ్నం 2గంటలకు మర్రిగూడలోని విజయ ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ మండల స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి బహిరంగ సభ ఇన్చార్జ్ శ్రీధర్ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. మండల స్థాయిలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలి

...బండ శ్రీశైలం

**చండూరు/గట్టుప్పల,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

కార్మిక,ప్రజా,రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 16న కార్మిక సమ్మె,గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. గురువారం గట్టుప్పల మండల కేంద్రంలో దేశవ్యాప్త కార్మిక సమ్మె,గ్రామీణ భారత్ బంద్‌ను గోడ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం బిజెపి ప్రభుత్వం కార్మిక, వ్యవసాయకూలీలు, రైతుల సమస్యల పరిష్కారంతోపాటు ,పన్నులు ,అధిక ధరలను నియంత్రించాలని కోరారు. కనీస వేతనం 26వేలు, లేబర్‌కోడ్‌లను



రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేదని, నిరుద్యోగ సమస్య, ధరల సమస్య పెరిగిందని అన్నారు. కార్మికవర్గం దేశవ్యాప్త సమ్మెను గ్రామీణ బందును విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు చాపల మారయ్య, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్,సిఐటియు నాయకులు కుక్కునూరు నాగేష్, సిపిఎం మండల కమిటి సభ్యులు అచ్చిన శ్రీనివాస్, కర్నాటి వెంకటేశం, బొల్లేపల్లి పుల్లయ,బండారి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# స్వపరిపాలన దినోత్సవం

**మర్రిగూడ,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



మండలంలోని భీమనపల్లి జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాద్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా వ్యవహరించి తమ పాత్రలకు వన్నె తెచ్చారు. తోటి విద్యార్థులకు ఉపాద్యాయులుగా విద్యాభోధన చేశారు. హెచ్ఎంగా, విద్యాధికారిగా, కలెక్టర్‌గా,ప్రజా ప్రతినిధులుగా వ్యవహరించిన విద్యార్థులు పలువురి ప్రశంసలను అందుకున్నారు. హెచ్ఎంగా విద్యార్థి ఏ.వెంకటేశ్, భవాని, మాధవి, చైతన్య, అస్మా, మినిస్టర్‌గా ఏ.స్నేహ, ఎంఈవోగా దివ్య నితిన్ తదితరులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దీవంత్, అక్బర్,మాస బాలరాజు, వేణు, శ్రీను, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో గుర్తింపు కోల్పోతున్న కుమ్మరులు

**-50 సంవత్సరాలు దాటిన వృత్తి దారులకు పెన్షన్ అందించాలి**

**-తెలంగాణ రాష్ట్రం కుమ్మర యువసేన రాష్ట్ర కార్యదర్శి మొగిలిచర్ల నాగరాజు**

**మునగాల ప్రభాతవార్త:**



కుమ్మర బంధు పథకం కుమ్మరుల జీవితాలలో వెలుగులు నింపాలని సామాజిక కార్యకర్త, తెలంగాణ రాష్ట్ర కుమ్మర యువసేన మొగిలిచర్ల నాగరాజు ప్రభుత్వానికి సూచించారు. సూర్యాపేట జిల్లా మునగాల మండలంలో విలేకరుల సమావేశం లో మొగిలిచర్ల నాగరాజు మాట్లాడుతూ.. తరాలు మారినా కుమ్మరుల జీవితాలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తిపరంగా, రాజకీయ, ఆర్థిక పరంగా రోజురోజుకు కుమ్మరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కుమ్మరులు ఆర్థికంగా, రాజకీయంగా, వృత్తిపరంగా ఎదిగేందుకు నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోనైనా కుమ్మరులను గుర్తించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్జిర్ల తిలక్ కుమార్, జిల్లా కోశాధికారి బొడ్డుపల్లి సతీష్, జిల్లా కార్యదర్శి కందుకూరి మధు, కిరణ్, మహేష్, శ్రీకాంతన, నవీన్, దామెర రవి తదితరులు పాల్గొన్నారు.

# మూడవసారి మోడీకి మద్దతు ఇవ్వాలి


**చిట్యాల, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త:**



బిజెపి చేపట్టిన పల్లెకు పోదాం, వార్డుకు పోదాం కార్యక్రమాన్ని గురువారం పట్టణ కేంద్రంలో 98వబూత్‌లో చేపట్టారు. బస్టాండ్ ఆవరణలో గల పురాతన ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించి అనంతరం పూజలు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బూత్‌లో గత ప్రజలకు కలిసి వివరించి మరోసారి మోడీకి ప్రజలు మద్దతు పలకాలని భారతీయ జనతా పార్టీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ లీగల్ సెల్ నియోజకవర్గ కన్వీనర్ గుండాల నరేష్ గౌడ్, అమరోజు గోవర్ధన్, చికిలమెట్ల అశోక్, కన్నబోయిన మహాలింగం తదితరులు ఉన్నారు.

# గావ్ చలో బస్తీ చలో అభియాన్

**చండూరు రూరల్,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వ తలపెట్టిన గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమం చండూరు పట్టణంలో గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో 3,4,10వ వార్డులలో ఆయా వార్డు ఇన్చార్జులు, కన్వీనర్‌లు, కోకన్వీర్లు బూతు ఇన్చార్జులు పాల్గొని ప్రధాని నరేంద్రమోడి చేసిన అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కోమటి వీరేశం,బోడ ఆంజనేయులు, తడకమళ్ల శ్రీధర్,పందుల సత్యం గౌడ్, పేర్ల గణేష్ ,భూతరాజు దేవదాసు పల్లెగోని చంద్రమౌళి,కటకం నరేష్, ఇరిగి లక్ష్మయ్య గంజి విజయ్, పులకరం నాగరాజు, చెనగాని శేఖర్,పెద్దబోయిన శంకర్,కారింగు శంకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 11న వరంగల్‌లో వధూవరుల వేదిక

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి వధూవరుల పరిచయ వేదికలో భాగంగా ఈ నెల 11న 8వ వార్షిక రాష్ట్ర స్థాయి పద్మశాలి వధూవరుల వివాహ పరిచయ కార్యక్రమంను వరంగల్‌లోని పోచమ్మ మైదాన్ దగ్గరి రత్న హోటల్ ఎదురుగా ఉన్న సిఅండ్‌డి అసోసియేషన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు తెలంగాణ ఉద్యోగుల పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొలిపాక సారయ్య, పరికిపండ్ల కోటేశంలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వివాహ పరిచయ వేదికకు హాజరయ్యే అబ్బాయిలు, అమ్మాయిలు వారి ఫొటోలతోపాటు బయోడేటాను తీసుకొని వెయ్యి నూట పదహారు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు.

# చలో నల్లగొండ సభను జయప్రదం చేయాలి-చిరుమర్తి

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 13న నిర్వహించనున్న చలో నల్లగొండ బహిరంగ సభను జయప్రదం చేయాలని నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు. గురువరాం ఆయన ఇంటివద్ద జరిగిన నల్లగొండ బహిరంగ సభ జనసమీకరణ సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ బహిరంగ సభకు నియోజక వర్గం లోని అన్ని గ్రామాల నుండి భారీ సంఖ్యలో బిఆర్ఎస్ కార్యకర్తలు మరియు నాయకులు కదలి రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, నల్లగొండ జిల్లా గ్రంధాలయాల మాజి చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి,



చెర్వుగట్టు మాజి సర్పంచ్ మల్గ బాలకృష్ణ, ఉపేందర్, అశోక్ రెడ్డి, ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16న జరగబోయే సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

**జూలపల్లి,ప్రభాతవార్త :**
జూలపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద ఫిబ్రవరి 16న జరిగే కార్మికుల సమ్మె,గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రతిఘటనగా ఫిబ్రవరి 16న కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంధు నిర్వహించాలని దేశంలోని కార్మిక,రైతు,వ్యవసాయ కూలీ సంఘాలు నిర్ణయించాయని అన్నారు. కనీస వేతనం నెలకు 26000 రూపాయలు చెల్లించాలని,కార్మికులను యజ మానులకు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ ను రద్దుచేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేయకూడదని,రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పచెప్పే తప్పుడు



విధానాలను మానుకోవాలని, వ్యవసాయ కూలీలకు వందరోజుల పనిని 200 రోజులకు పెంచాలని, రోజు కూలి 600 రూపాయలుగా నిర్ణయించాలని, పెరుగుతున్న గ్యాస్, పెట్రోల్, నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించాలని, కేంద్ర ప్రభుత్వ శాఖల పరిధిలో ఖాళీగా ఉన్న 14 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, తదితర 23 డిమాండ్లతో ఈ సమ్మె నిర్వహించడం జరుగుతుందని,ఈ దేశభక్తి యుతమైన సమ్మెలో జిల్లాలోని కార్మికులు,రైతులు,వ్యవసాయ కూలీలు, ప్రజానీకం అందరు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మండలంలో వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కారన్మికులకు రెండు, మూడు నెలలుగా వేత నాలు పెండింగ్‌లో ఉన్నాయని, గత సంతవ్సరంలో జరిగిన సమ్మె కాల వేతనం కూడా ఇప్పటివరకు చెల్లించలేదని అన్నారు. పెండింగ్ లో ఉన్నాయని,గత సంవత్సరం లో జరిగిన సమ్మె కాల వేతనం కూడా ఇప్పటివరకు చెల్లించలేదని అన్నారు. పెండింగ్ వేతనాలు, సమ్మెకాల వేతనం చెల్లించే విధంగా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బి.సంపత్, రెడ్డి మల్ల నగేష్, ప్రశాంత్, ఎం.రాజయ్య, లచ్చయ్య, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**– టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యాం**

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టిపిసిసి కార్యదర్శి, పెద్దపల్లి పార్లమెంట్ నాయకులు పెర్క శ్యాం తెలిపారు. పెద్దపల్లి వైట్ హౌస్‌లో ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యాం మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆటో డ్రైవర్లు కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేశారని అభినందించారు. ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు. ఆటో డ్రైవర్లకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా పెర్క శ్యాంకు ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు మద్దతు తెలిపారు. శ్యాంను డ్రైవర్లు సన్మానించారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**జూలపల్లి,ప్రభాతవార్త :**
జూలపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి,ఐటి పరిశ్రమశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబుకి, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ల చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈ సందర్భంగా మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలలో కాంగ్రెస్ పార్టీ గెలవగానే రెండు హామీలు నెరవేర్చడం జరిగిందని, ఇప్పుడు గృహలక్ష్మీ పథకం కింద 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, నిరుపేదలకు 200 యూనిట్ల కరెంటు కాల్చుకునే ప్రతి నిరుపేదలకు ఉచితంగా విద్యుత్ కార్యక్రమం ఈ నెల నుండి అమలులోకి వస్తున్న సందర్భంగా మా నాయకులకు పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరి అంజయ్య, మాజీ కోప్షన్ సభ్యులు ఎండి



గౌస్‌పాషా, కొంకటి భూషణం,ముమ్మాడి రవి,దాడి కుమార్,అమరగాని సాయిగౌడ్,నెరువట్ల రమేష్,ఐరుగురాల ప్రభాకర్,నెరువట్ల దుర్గయ్య,చీకట్ల అంజయ్య, రాజేశం,తదితరులు పాల్గొన్నారు.

## హైమాస్ట్ లైట్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు



**ముస్తాబాద్, ప్రభాతవార్త.**
ముస్తాబాద్ మండల కేంద్రంలో శ్రీ స్వయంబు వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్‌ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి గురువారం ప్రారంభించారు. అడిగిన వెంటనే హైమాస్ట్ లైట్‌ను ఏర్పాటు చేయించిన కాంగ్రెస్ మండల అధ్యక్షునికి ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు రంజన్ నరేష్, ఎదునూరి భానుచందర్, పట్టణ ఉపాధ్యక్షులు ఎద్దండి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి తదితరులున్నారు.

## ఈ నెల 11న వరంగల్‌లో వధూవరుల వేదిక

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**
పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి వధూవరుల పరిచయ వేదికలో భాగంగా ఈ నెల 11న 8వ వార్షిక రాష్ట్ర స్థాయి పద్మశాలి వధూవరుల వివాహ పరిచయ కార్యక్రమంను వరంగల్‌లోని పోచమ్మ మైదాన్ దగ్గరి రత్న హోటల్ ఎదురుగా ఉన్న సిఆండ్‌డి అసోసియేషన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు తెలంగాణ ఉద్యోగుల పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొలిపాక సారయ్య, పరికిపండ్ల కోటేశంలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వివాహ పరిచయ వేదికకు హాజరయ్యే అబ్బాయిలు, అమ్మాయిలు వారి ఫోటోలతోపాటు బయోడేటాను తీసుకొని వెయ్యి నూట పదహారు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు.

## కుక్కల దాడిలో గొర్రెలు, కోళ్లు మృతి చెందడం బాధాకరం

**– మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య – బాధితుడు తిరుపతికి 5వేల రూపాయల సాయం అందజేత**



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గురువారం ఉదయం 10గంటలకు పరకపల్లి తిరుపతికి చెందిన మేకల షెడ్‌పై వీధి కుక్కలు దాడి చేయగా, 6 గొర్రెలు, 20 కోళ్లు మృతి చెందాయి. దాడి జరిగిన విషయాన్ని తెలుసుకున్న మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య బాధిత తిరుపతి కుటుంబాన్ని పరామర్శించి, 5వేల రూపాయల తక్షణ సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా అంతయ్య మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కెటిఆర్ దృష్టికి దాడి ఘటన విషయాన్ని తీసుకెళ్లి బాధిత కుటుంబానికి సహాయం అందేలా చొరవ తీసుకుంటామని అన్నారు. అధైర్యపడవద్దని, గ్రామం తరుపున అండగా ఉంటామని బాధిత కుటుంబానికి భరోసా కార్యక్రమంలో బాలసాని లెనిన్, సతీష్, పవన్‌తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాల్యమిత్ర ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**



ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన బత్తుల రాజు అప్పుల బాధతో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ పరిస్థితి తెలుసుకున్న ఎల్లారెడ్డిపేట పూర్వపు 1994–95 ఎస్ఎస్‌సి విద్యార్థులు బాల్యమిత్ర ఫౌండేషన్ తరుపున 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం మృతుని భార్యకు అందించారు. ముందుగా కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు చందుపట్ల లక్ష్మారెడ్డి, రావుల ఎల్లారెడ్డి, నేవూరి రామేశ్వర్ రెడ్డి, కుంబాల తిరుపతి, బండి సత్యనారాయణ, సొల్ల క్రాంతి కుమార్, ప్యారం రాంబాబు, బాద నరేష్ పాల్గొన్నారు.

## ప్రతిమ ఆసుపత్రి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
కరీంనగర్ నగునూరు ప్రతిమ ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ప్రతిమ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ నాగుల మల్యాల శివ అన్నారు. గురువారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామ ప్రజలకు, యువకులకు ప్రతిమ ఆసుపత్రి సేవలు, నిరుద్యోగులకు ఉచిత ఉపాధి శిక్షణ, హెల్త్ ప్యాకేజీలపై వివరించారు. ప్రతి శుక్రవారం ఉచిత బస్ సర్వీస్‌ను అందిస్తున్నట్లు సూచించారు. ఈ






# సీఎం రేవంత్‌రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్



**తుంగతుర్తి, ఫిబ్రవరి 8:** నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్‌లు చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని కాం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని మాజీ మంత్రి ఆరీ ్టఆర్ నివాసంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గత పది సంవత్సరాలు రాష్ట్రాన్ని బీఆర్ఎస్ నాయకులు లూటీ చేసి అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీ వారిదేనని, ఓటమిని జీరి ్ణంచుకోలేకనే ఇలాంటి విమర్శలు చేస్తున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి మాజీ మంత్రి జగదీష్‌రెడ్డికి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌లకు లేదన్నారు. వారు చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పి వెనక్కి తీసుకోవాలని, లేని యెడల నియోజకవర్గంలో వారిని తిరగనియ్యమని హెచ్చరించారు. ఎన్నికల్లో కాం గ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్‌రావు, ఒరుగంటి సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా రా ష్ట్ర కోఆర్డినేటర్ కొండ రాజు, జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ కొండ రాజు, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పుల రాంబాబు, నియోజకవర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి రామడుగు నవీన్, నాయకులు కుంచాల ప్రవీణ్‌రెడ్డి, మండల మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి అబ్దుల్, అక్కినపల్లి నరేష్, గుగులోతు భాస్కర్, దేవరపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాన పనికి సమాన వేతనం అందించాలి



**కొండమలేపల్లి, ఫిబ్రవరి 8:** సమాన పనికి సమాన వేతనం అందించాలని మీటర్ రీడింగ్ కార్మికులు అన్నారు. దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికులు గురువారం మండల కేంద్రంలోని డీఈ ఆఫీస్ నందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరముల నుండి విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికులు చాలి చాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో కరోనా కాలంలో ప్రాణాలు ఫణంగా పెట్టి బిల్లులు కొట్టామన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం గృహజ్యోతి పథకంలో భాగంగా పనిభారం పెరిగిందని ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించి ఫీజు రేటు విధానం రద్దు చేసి తమకు నెలవారి పనిదినాలు కల్పించి కనీస కార్మిక చట్టం ప్రకారం వేతనాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ యాజమాన్యమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో మీటర్ రీడింగ్ డివిజన్ అధ్యక్షులు తిరుపతయ్య, ఉపాధ్యాక్షులు జైపాల్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, మణి, కార్యవర్గ సభ్యుడు సాయివికాస్‌రెడ్డి పవన్, సూర్య, రాజేష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# పిఏపల్లి పిఏసిఎస్ చైర్మన్,వైస్ చైర్మన్ పై నెగ్గిన అవిశ్వాసం





-నూతన చైర్మన్‌గా తేరమణీపాల్‌రెడ్డి,వైస్ చైర్మన్ సీతారాం ఎన్నిక

-బందోబస్తు ఏర్పాట్లును పరిశీలిస్తున్న కొండమల్లేపల్లి సీఐ దనంజయగౌడ్,ఎస్ఐలు

**పెద్దఅడిశర్లపల్లి,పిబ్రవరి08,ప్రభాతవార్త:** మండలంలోని సహకార సంఘం చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి,వైస్ చైర్మన్ శిరసువాడు శ్రీనుపై డైరెక్టర్లు పెట్టిన అవిశ్వాసం నెగ్గింది,13మంది సభ్యులలో 10మంది సభ్యులు జనవరి 19 తేదిన చైర్మన్,వైస్ చైర్మన్‌పైన అవిశ్వాసం తీర్మానం పెట్టాలని జిల్లా సహకార సంఘం అధికారికి వినతిపత్రం అందజేశారు,ఈ నెల 8న గురువారం నాడు సహకార సంఘం వ్యవసాయ పరమితి కార్యలయంలో జిల్లా అధికారి డిసీవో కిరణ్‌కుమార్ అవిశ్వాసం తీర్మానం సమావేశాన్ని ఏర్పాటు చేశారు,సమావేశంలో 13 మంది సభ్యులకు 11 మంది సభ్యులు అనుకూలంగా చేతులు లేపి ఓటు వేశారు,అనంతరం డైరెక్టర్లు నూతన చైర్మన్‌గా తేర మణిపాల్‌రెడ్డి,వైస్ చైర్మన్‌గా సపావత్ సీతారాంనాయక్‌ను ఎన్నకోవడం జరిగింది,ఎన్నికైన వారికి జిల్లా అధికారులు నియామక పత్రాలను అందజేశారు,ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన తేరా మణిపాల్‌రెడ్డి మాట్లాడుతూ నాకు సహకరించిన డైరెక్టర్లకు,నాయకులకు,బందువులకు,ప్రజలకు కృతజ్ఞతలు



తెలియజేశారు,మండలంలోని ప్రజలకు,రైతులకు అందరికి అందుబాటలో ఉంటు వారి సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందుస్తుగానే గుడిపల్లి పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేసి కొండమల్లేపల్లి సీఐ దనంజయగౌడ్,ఎస్ఐలు రంజిత్‌రెడ్డి,వీరబాబు లు పరిశీలన చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో సీఈఓ వెంకటేశ్వర్‌రెడ్డి,ఎఆర్‌లు ఎస్‌కె భాణీ,విజయ్‌కుమార్,డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# 55 ఏండ్ల పాలనలో యాదాద్రికి ఒక్క రూపాయి అన్న ఇచ్చారా ?



-యాదాద్రి ఆలయాన్ని ప్రపంచ ఖ్యాతి అబ్బురడే విధంగా చేశాం

-బీఆర్ఎస్ పాలనలో ప్రతి మూల అభివృద్ధి

-ఆదర్శంగా ఉండండి .. అసయించుకునేలా కాదు ..

-ప్రెస్‌మీట్‌లో కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి ఆలయానికి గత 55 ఏళ్ళ కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు ఒక్క రూపాయి అన్న ఇచ్చారా అని మాజీ ప్రభుత్వ విఫ్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం యాదగిరిగుట్టలోని బీఆర్ఎస్ భవన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆమె విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. కేసిఆర్ పాలనలో ప్రతి మూల అభివృద్ధి చేయాలని సంకల్పించారని, పదేండ్ల కేసిఆర్ పాలనలోనే యాదాద్రి ఆలయానికి రూ.1,250 కోట్లు కేటాయించి ఈ తరంలో అద్భుతమైన దేవాలయాన్ని పునఃనిర్మాణం చేశారని, దేశంలో ఒక్క తెలంగాణ రాష్ట్రానికి ఐదు అవార్డులు వచ్చాయని, ప్రపంచ ఖ్యాతి అబ్బురపడే విధంగా అభివృద్ధి చేశారని, సీఎం రేవంత్‌రెడ్డి నలుగురికి ఆదర్శంగా ఉండాలే కానీ, అసయించుకునే విధంగా పాలన చేస్తున్నారని, ఈ ప్రాంతం అభివృద్ధి కోసం కేసిఆర్ గత ప్రభుత్వంలో వైద్యకళాశాల మంజూరు చేయించాం, భువనగిరి జిల్లాకు వైద్య కళాశాల మంజూరు చేయించామని, బీబీ నగర్‌లో ఎయిమ్స్ ఉన్నప్పటికి యాదగిరిగుట్టలో మెడికల్ కళాశాలను తీసుకువచ్చామని అన్నారు. యాదాద్రి దేవాలయానికి వచ్చి, వెళ్ళే భక్తుల సౌకర్యార్థం 100 పడకల ఆసుపత్రిని 2022 నవంబర్ 29లో శంకుస్థాపన చేసుకున్నామని, యాదాద్రీషుని పేరుతో వైద్యకళాశాల ఆ వెంటనే జీవో నెంబర్ 85తో 5 జూలై 2023లో మంజూరు చేయించామని, శంకుస్థాపన చేయాలని అనుకున్నప్పటికి స్థలం లేక శంకుస్థాపన చేయలేదని దుయ్యబట్టారు. సర్వే నెంబర్ 64ను గుర్తించి అక్కడ నిర్మాణం చేయాలని అనుకున్నామని, 20 ఎకరాల మెడికల్ కళాశాలకు అప్పటి కలెక్టర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ మెడికల్ కళాశాల కావాలంటే నిధులు కేటాయించి, నిధులు మంజూరు చేయాలి కానీ, కొండగల్ వైద్య కళాశాల కోసం యాదాద్రికి కేటాయించిన దానిని ఎలా తీసుకెళ్తారని, యాదాద్రి భువనగిరి జిల్లాకు మంజూరైన కళాశాలను తీసుకెళ్తే ఊరుకునేది లేదని, జీవోను తుంగలో తొక్కి, కొండగల్‌కు తీసుకుపోతే ఊరుకోమని అన్నారు. ప్రభుత్వం మీదే కాబట్టి ఇక్కడే మంజూరైన వైద్య కళాశాలను తీసుకుపోవద్దని, మెడికల్ కళాశాలకు 300 పడకల ఆసుపత్రి ఖచ్చితంగా ఉంటుందని, దూర దృష్టితోనే సర్వే నెంబర్ 64లో మెడికల్ కళాశాల కోసం స్థలం చూశామని, 20 ఎకరాలు సరిపోకపోతే మిగిలిన స్థలంలో నిర్మాణం చేసుకోవచ్చుని ఆలోచించామని, ఈ నెల చివరి వరకు అనుకూలమైన నిర్ణయం వస్తుందని అనుకుంటున్నామని, అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులు సీఎం దృష్టికి తీసుకెళ్ళాలని, కొడంగల్ ప్రజలే కాదు... యాదాద్రి ప్రజలు కూడా ఉన్నారని గుర్తుంచుకోండి అని ఉద్ఘాటించారు. త్వరితగతిన 100 పడకల ఆసుపత్రి, వైద్య కళాశాలను నిర్మాణం చేయాలని, మార్చి 1వ తదేఈ వరకు వైద్యశాల ఉంటుంద, ప్రకటించకుంటే స్వయంగా రిలే నిరాహార దీక్ష చేస్తామని, ఈ ప్రాంతం మీద ప్రేమ, చిత్తశుద్ధి ఉంటే వైద్య కళాశాల ఉండాలని కాంగ్రెస్ నాయకులు సైతం పట్టుపట్టాలని, ఇక్కడ వైద్య కళాశాల ఉంటే వేల ఉద్యోగాలు ఉండటంతో పాటు వేల ప్రాణాలు కాపాడొచ్చని, మానవత్వం ఆలోచన ప్రతి ఒక్కరూ చేయాలని, 1వ తేదీన నిర్ణయం తీసుకుని, కార్యాచరణ చేపడతాం అని అన్నారు.



## కేరళ ప్రభుత్వం పట్ల బీజేపీ అనుసరిస్తున్న కక్షపూరిత వైఖరి విడనాడాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**
కేరళ ప్రభుత్వం పట్ల బీజేపీ అనుసరిస్తున్న కక్షపూరిత వైఖరిని విడనాడాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ అన్నారు. గురువారం సిఐటియు కేంద్ర కమిటీ పిలుపుమేరకు బీజేపీ సర్కారు కక్షపూరిత వైఖరిని నిరసిస్తూ తుర్కపల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేరళలోని వామపక్ష ప్రభుత్వం పట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని, రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాలకు, సమైక్య విధానానికి భిన్నంగా వ్యవహరిస్తుందని బీజేపీ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం నిధులను కేరళ ప్రభుత్వానికి ఇవ్వకుండా పేద ప్రజలు, కార్మికులు, మధ్యతరగతి ప్రజలపై అనేక భారాలు పడే విధంగా వివరిస్తూ గవర్నర్‌ను కేంద్ర ప్రభుత్వ చెప్పు చేతుల్లో ఉంచుకొని అక్కడ పరిపాలన




కొనసాగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య, సిఐటియు మండల నాయకులు కోట నాగరాజు, ట్రాన్స్‌పోర్ట్ రంగం మండల నాయకులు జి.శ్రీను, రుక్నాథం, బి.రాములు, ఎల్లేష్, భవన నిర్మాణ సంఘం మండల నాయకులు కే.మల్లేష్, రవీందర్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**
పోస్ట్ ఆఫీస్ సేవలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ పోస్ట్ పేమెంట్ భువనగిరి బ్రాంచ్ సీనియర్ మేనేజర్ నవీన్ కోరారు. గురువారం తుర్కపల్లి మండలంలోని స్థానిక పోస్ట్ ఆఫీస్ ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధార్ కార్డుకు మొబైల్ నెంబర్ జోడించడం, కొత్తగా 5 సంవత్సరాలలోపు పిల్లలకు ఆధార్ కార్డులు తీయడం, ఇండియన్ పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు అకౌంట్స్ ఓపెనింగ్ చేయడం జరుగుతుందని, గ్రామీణ ప్రాంత ప్రజలకు పోస్ట్ ఆఫీస్ చేస్తున్న సేవలను మరువలేనివన్నారు. అతితక్కువ ప్రీమియంతో ఎంతో ఉపయోగవంతమైన పాలసీలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చి ఎంతో మందిని పాలసీదారులుగా చేర్పించిన ఘనత పోస్ట్ ఆఫీస్‌కె దక్కిందన్నారు.



ఈ కార్యక్రమంలో మేనేజర్ సంతోష్, పోస్ట్ మాస్టర్ దేవేందర్, బిజినెస్ కరస్పాండెంట్ ఏశాల ఉద్దీప్ పాల్గొన్నారు.

## ఎస్‌కెఎస్ బ్యానర్‌లో ఆర్ట్ డైరెక్టర్‌గా సింగారం వాసి బోనాల నవీన్



**రాజాపేట ప్రభాతవార్త:**
నూతన నిర్మాణ సంస్థలు ఎస్‌కేఎస్ క్రియేషన్స్ అండ్ ప్రసన్న క్రియేషన్స్ పతాకంపై ఇన్నోటివ్ కాన్సెప్ట్‌తో రూపొందనున్న హారర్ థ్రిల్లర్ తిమిరం చిత్రం బుధవారం ఉదయం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ప్రశాంత్ గురువాన హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రాహుల్ అయ్యర్, ప్రసన్న, వేణుగోపాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇషా యాదవ్ కథానాయిక, పల్సర్ బైక్ రమణ ముఖ్యపాత్రలో కనిపించ బోతున్నారు. హైదరాబాద్‌లోని పరమేశ్వర హీరోయిన్‌పై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి నిర్మాతల్లో ఒకరైన వేణుగోపాల్ స్విచ్చాన్ చేయగా, ప్రముఖ పారిశ్రామిక వేత్త ప్రసాద్ క్లాప్ నిచ్చారు. ఈ సందర్భంగా హీరో, దర్శకుడు ప్రశాంత్, గురువాన మాట్లాడుతూ.. ఓ ఇన్నోటివ్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న సరికొత్త హారర్ థ్రిల్లర్ ఇదని, కథ మీద నమ్మకంతో నిర్మాతలు ఈ అవకాశం ఇచ్చారని, హీరోగా, దర్శకుడిగా ఇది తన మొదటి చిత్రమని, కొత్తదనంతో కూడిన ఈ చిత్రం తప్పకుండా అందరికి నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ.. మూడ నమ్మకాలు మీద నడిచే హారర్ చిత్రమిదని, రెండు షెడ్యూల్‌లో 30 రోజుల్లో చిత్రీకరణ పూర్తిచేస్తామని, వేసవిలో చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. ఈ చిత్రానికి కథ మాటలు స్క్రీన్‌ప్లే ప్రశాంత్ గురవాన, సంగీతం తరుణ్ రానా ప్రతాప్, డీఓపీ మహేష్, ఎడిటర్ వరకాల, కాస్ట్యూమ్ పావని రామిశెట్టి, ఆర్ట్ డైరెక్టర్ నవీన్, లైన్ ప్రొడ్యూసర్ ప్రసాద్.పిలని వివరించారు.

## నమిల ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య పరీక్షలు

**రాజాపేట ప్రభాతవార్త:**




రాజాపేట మండలంలోని నెమిలో ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఎనిమిదో తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎనీమియా ముక్త భారత్ ప్రోగ్రాం కింద వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల్లో హిమోగ్లోబిన్ ఎంత శాతం ఉందో ఈ పరీక్షల్లో తెలిపారు. మొత్తము 38 మంది విద్యార్థులకు గాను నార్మల్గా 18 మైల్డ్ అనీమియా ఏడుగురు మోడేట్ అనీమియా కింద 11 మందిని గుర్తించారు. సినియర్ జీరో ఉండటం వల్ల పట్ల వైద్య సిబ్బంది సంతోషాన్ని వ్యక్తం చేశారు. గుర్తించిన వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కవిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాసరెడ్డి, డాక్టర్ ప్రశాంత్, ఫార్మసిస్ట్ సంగీత, ఏఎన్ఎం అనిత, ఉపాధ్యాయులు ప్రసూనకుమారి, భారతి, బుగ్గారెడ్డి, అనుసుద్దిన్, మల్లేషములు పాల్గొన్నారు.

## రఘునాధపురంలో పిఆర్టియు తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

**రాజాపేట ప్రభాతవార్త:**
రాజాపేట మండలం రఘునాధపురం ఉన్నత పాఠశాలలో గురువారం పీఆర్టీయూ తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బింగి భాస్కర్ ఆధ్వర్యంలో పాఠశాల ఇన్చార్జి, ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయుల బృందం పీఆర్టీయు తెలంగాణ నాయకులు పాల్గొని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జి.నాగలక్ష్మి, మండల నాయకులు గుర్రం శ్రీనివాసరెడ్డి, వెంకన్న, సంపత్, బాల భవాని, అరుణకుమారి, శ్రీనివాసాచారి, నవీన్, చామంతి తదితరులు పాల్గొన్నారు.



## యాద్రాద్రి భువనగిరి
## వార్త

## ఎస్ఎస్‌సి విద్యార్థులకు స్నాక్స్ అందజేత

**రాజాపేట ప్రభాతవార్త:**



ఎస్ఎస్‌సి విద్యార్థులకు సాయంత్ర స్నాక్స్ కొరకు గ్రేటర్ నల్గొండ ఎన్ఆర్ఐ ఫోరమ్ వారు అందించిన ఆర్థిక సహకారంతో గురువారం రాజపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బూర్గు మహేందర్ రెడ్డి స్నాక్స్ అందించారు. స్నాక్స్ డోనేషన్ కొరకు కృషి చేసిన పారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బుస్సా రమేష్‌కి, గ్రేటర్ నల్గొండ ఎన్ఆర్ఐ ఫోరం వారికి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు.

## సమాన పనికి సమాన వేతనం అందించాలి

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 8:**



సమాన పనికి సమాన వేతనం అందించాలని మీటర్ రీడింగ్ కార్మికులు అన్నారు. దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికులు గురువారం మండల కేంద్రంలోని డీఈ ఆఫీస్ నందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరముల నుండి విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికులు చాలి చాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో కరోనా కాలంలో ప్రాణాలు ఫణంగా పెట్టి బిల్లులు కొట్టామన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం గృహజ్యోతి పథకంలో భాగంగా పనిభారం పెరిగిందని ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించి ఫీజు రేటు విధానం రద్దు చేసి తమకు నెలవారి పనిదినాలు కల్పించి కనీస కార్మిక చట్టం ప్రకారం వేతనాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ యాజమాన్యమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో మీటర్ రీడింగ్ డివిజన్ అధ్యక్షులు తిరుపతయ్య, ఉపాధ్యక్షులు జైపాల్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, మణి, కార్యవర్గ సభ్యుడు సాయివికాస్‌రెడ్డి పవన్, సూర్య, రాజేష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు రహదారి నిబంధనలు పాటించాలి

**కోదాడ రూరల్,(ప్రభాతవార్త):**
వాహనాలు నడిపే సమయంలో డ్రైవర్లు రహదారి నియమ నిబంధనలు పాటించాలని కోదాడ డిఎస్పి ప్రకాష్ అన్నారు. కోదాడ పట్టణంలో ఆటో డ్రైవర్లకు 35వ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా వారికి అవగాహన కల్పించారు. వాహనం నడిపేటప్పుడు సిగ్నల్‌ను అతిక్రమించొద్దన్నారు. రోడ్డు మీద పార్కింగ్ చేసేటప్పుడు ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహనాన్ని అతివేగంతో నడిపిన, మద్యం సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని, వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్ పత్రాలు, లైసెన్సు తప్పనిసరిగా డ్రైవర్లు తమ వెంట ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ రాము, ట్రాఫిక్ ఎస్ఐ రాంబాబు, పట్టణ ఎస్ఐలు రామాంజనేయులు, యాదవేందర్ రెడ్డి, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యేక పారిశుద్ధ్య పనులను సద్వినియోగం చేసుకోవాలి

## -మిర్యాలగూడ ఎంపిడిఓ, స్పెషలాఫీసర్ జ్యోతిలక్ష్మి

*కాల్వపల్లి(మిర్యాలగూడరూరల్), ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*

ఈనెల 7 నుండి 15 వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎంపిడిఓ, స్పెషలాఫీసర్ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం కాల్వపల్లిలో డ్రైనేజీ, పారిశుద్ధ్య తదితర మరమ్మతులను పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ స్థానిక ప్రజల సహకారంతో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని, పంచాయతీ కార్యదర్శులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాల్లో పంచాయతీ కార్మికులతో మురికి కాలువలను శుభ్రం చేయించి ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. అనంతరం రెవెన్యూ ప్లాంటేషన్ పనులను, నర్సరీలను సందర్శించి ఇంటింటి అవసరాల నిమిత్తం పెంచుతున్న



మొక్కలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్యయాదవ్, పంచాయతీ కార్యదర్శి లావణ్య, అంగన్‌వాడీ టీచర్ ఇంద్రపల్లి సైదమ్మ, ఆశావర్కర్ సైదమ్మ, బివికె సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాయితీ గ్యాస్ కనెక్షన్లకు వివరాలు అందజేయండి

*మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మహిళలకు రాయితీ అందించే గ్యాస్ కనెక్షన్ల నెంబర్ తదితర వివరాలను సంబంధిత పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్లకు అందజేయాలని మిర్యాలగూడ మండల ప్రత్యేకాధికారి జూలకంటి వెంకట్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక రైతువేదికలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లకు నిర్వహించిన సమావేశంలో మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, తహశీల్దార్ హరిబాబుతో కలిసి అయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అమలు చేసే అరు గ్యారెంటీల్లో భాగంగా మహిళలకు రాయితీపై అందించే మహాలక్ష్మి పథకంలోని గ్యాస్ కనెక్షన్ల వివరాల నమోదులో భాగంగా ప్రజాపాలనలో రూ.500లకు గ్యాస్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వినియోగదారుల్లో తప్పుడు సమాచారం, అసంపూర్తి సమాచారం అందజేసిన




వారు ప్రభుత్వం నిర్దేశించిన యాప్ ద్వారా అంగన్‌వాడీ టీచర్లకు వినియోగదారులందరూ తమ రేషన్‌కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, పంపిణీ సంస్థ వివరాలను అందజేయాలన్నారు.

# వరల్డ్‌కప్‌కు మహేంద్రగిరి ఎంపిక..చేయూతనందించిన కౌన్సిలర్

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*

ఢిల్లీలో జరిగే వరల్డ్‌కప్ క్రీడల్లో పాల్గొనేందుకు అర్థికస్థోమత లేని నిరుపేద అంతర్జాతీయ క్రీడారునికి..గురువారం అర్థిక సహాయాన్ని కౌన్సిలర్ అందజేశాడు. మిర్యాలగూడ పట్టణంలోని రామ్‌నగర్‌కు చెందిన గోళ్ళ మహేంద్రగిరి షూటింగ్‌బాల్ క్రీడలో ప్రతిభ చూపి ఉన్నతస్థాయికి ఎదగారు. నల్లగొండలోని కేకెఅర్‌స్పోర్ట్స్ అకాడమీలో కోచింగ్ పొందినట్లు తెలిపారు. గత నెల ఏపిలోని విజయవాడలో 12,13,14 తేదీల్లో జరిగిన జాతీయ షూటింగ్ బాల్‌క్రీడలో అత్యంత ప్రతిభకనబర్చి అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. మార్చి 3న దేశ రాజధాని ఢిల్లీలో మొదటిసారి నిర్వహించనున్న అంతర్జాతీయ షూటింగ్‌బాల్ వరల్డ్ కప్ పోటీల్లో పాల్గొనున్నారు. క్రీడలో ప్రతిభ ఉన్నప్పటికీ అర్థికంగా లేకపోవడంతో విషయం తెలుసుకున్న 14వ వార్డు కౌన్సిలర్ గంధం రామకృష్ణ తన స్నేహితులలో కలిసి సుమారు 40వేలు సేకరించి నగదును క్రీడాకారుడు మహేంద్రగిరికి అందజేశారు. వరల్డ్‌కప్‌లో ప్రతిభచూపి బారతదేశానికి,



పుట్టిన ఊరికి పేరు తీసుకరావాలన్నారు. తనకు తోడ్పాటు అందించిన కౌన్సిలర్ రామకృష్ణ, మేకల శ్రీనివాస్,కోదాటి అనిల్,పందిరి నాగరాజు, నరేష్, అబ్దుల్లా, శ్రీనివాస్, సంతోష్, అజారుద్దీన్, ఇతరులకు క్రీడారుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# డైరీ, క్యాలెండర్ అవిష్కరించిన ఎంపిడిఓ

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*



బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర డైరీ, క్యాలెండర్‌ను గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అవిష్కరించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ చట్టంలోని పలు విషయాలు తెలిసే విధంగా డైరీని ముద్రించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్, సైదానాయక్, మక్లానాయక్, శ్రీనునాయక్, సీనియర్ జర్నలిస్టులు హమీదొద్దీన్, మహ్మద్ అస్లాం, జె.లక్ష్మణ్‌యాదవ్, మంద సైదులు, రంగా శ్రీనివాస్, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# బెల్టుషాపులను ఎత్తివేయకుంటే ఉద్యమిస్తాం

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*



విచ్చలవిడి బెల్ట్‌షాపుల నిర్వహణతో జిల్లాలో మహిళలపై నేరాలు పెరిగిపోతున్నాయని ఐద్వా జిల్లా ప్రధానకార్యదర్శి పాలడుగు ప్రభావతి, యూటిఎఫ్ కార్యదర్శి నాగమణిలు అరోపించారు. గురువారం మిర్యాలగూడలో ఐద్వా రౌండ్‌టేబుల్ సమావేశంలో వారు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం బెల్ట్‌షాపులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మునుగోడు తరహాలో రాష్ట్ర వ్యాప్తంగా బెల్ట్‌షాపులు రద్దు చేయాలన్నారు. జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం అరుణకుమారి, నాగమణి, బిసి సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, మట్టమ్మ, సీనియర్ నాయకురాలు గాదె పద్మ, గోవర్ధన, పూలమ్మ, శాంతమ్మ, ఊర్మిళ, హుస్సేన్, కృష్ణవేణి, సరిత, మంగ తదితరులు పాల్గొన్నారు.




# పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధవహించాలి

*త్రిపురారం,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

గ్రామాలలో అంటువ్యాధులు ప్రభలకుండా,మంచినీటి వనరులు కులషితం కాకుండా పరిసరాల పరిశుభ్రతతోపాటు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని త్రిపురారం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిణి,ఎంపిడివో అలివేలు మంగమ్మ అన్నారు గురువారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్థానికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్లెల అభివృద్ధికొరకు నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంను ప్రజా భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేంద్రకుమార్, ఆర్యవైశ్య సంఘం నాయకులు పోలిశెట్టి ఆదినారాయణ,నగిరి వెంకన్న, నగిరి శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది,తదితరులు ఉన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*

మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 8మంది పట్టుబడ్డారు. నిందితులను గురువారం 1వ ఏడిజె కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి వారికి రూ.10వేల జరిమానా విధించినట్లు మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పట్టణంలో మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిం చడంతో పాటు సంబంధిత ధృవప త్రాలు కలిగియుండాలని, హెల్మెం ట్ తప్పని సరిగా పాటించా లన్నారు. వా హనాలకు నెంబర్‌ప్లేట్ ఉండాలని, లేనట్లయితే కేసులు నమోదు చేస్తామన్నారు.



# శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మి ర్యాల గూడ రూరల్ ఎస్ఐ గోపతి సతీ ష్ అన్నారు. గురువారం స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌లో అయన విలేకర్లతో మాట్లాడుతూ ఫిర్యాదుదా రులు నేరుగా తనను సంప్ర ది ంచాలని, గ్రామాల్లో అపరిచిత వ్యక్ త్తులు కనిపిస్తే తమకు వెంటనే సమాచారం అందించాలన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ నర్సింహులు బది లీపై నల్లగొండకు వెళ్లగా అయన స్థానంలో బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. 2020 బ్యాచ్‌కు చెందిన సతీష్ హై ద్రాబాద్, సూర్యాపేట ఎస్పి కార్యాలయంతో పాటు ఐటిసెల్లో పనిచేసి బదిలీపై వచ్చినట్లు తెలిపారు.



# ఎన్నెస్పీకి అనుకూలంగా కోర్టు తీర్పు

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని ఎన్నెస్పీకి చెందిన భూ కేటాయింపులకు సంబంధించిన కేసులో గురువారం గౌరవ హైకోర్టు ప్రభుత్వానికి (ఎన్నెస్పీ) అనుకూలంగా తీర్పు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. సర్వే నెంబర్లు 843,844,855ల్లో ఎన్నెస్పికి చెందిన కొంత భూమి వివాదం 1995లో నుండి కోర్టులో ఉంది. ఈ భూ వివాదం కేసులో గురువారం గౌరవ హైకోర్టు వారు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. భూమి వివాదానికి సంబంధించిన కేసుల్లో గతంలో మిర్యాలగూడ ఎన్నెస్పి డిఈఈగా పనిచేసిన బుచ్చిబాబు, క్యాంపు సెక్షన్ ఏఈఈ శ్రీనివాసులు హాజరై ఎన్నెస్పీ తరుపున ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వచ్చేటట్లు కృషి చేశారు. ఎన్నెస్పీ భూమిపై ఎన్నెస్పీకి హక్కులు కల్పిస్తూ తీర్పు రావడం పట్ల శాఖ ఉద్యోగ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# మూసి నది నుంచి అక్రమంగా ఇసుక తరలింపు

మోత్కూర్,ఫిబ్రవరి08, ప్రభాతవార్త:

మోత్కూర్ మండలం దత్తప్పగూడెం వద్ద గల మూసి నది నుంచి అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. రోజు 50 నుంచి 100 ట్రాక్టర్ల ఇసుకను తరలించి వ్యవసాయ బావుల వద్ద కుప్పలు పోసుకొని రాత్రి వేళలో లారీలతో తరలిస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రామన్నపేట మండలం తుర్కపల్లి గ్రామం రైతులు కొంద్రాతి సత్తయ్య, కొంద్రాతి వెంకటయ్య, కొంద్రాతి బక్కయ్య, బాసని మల్లయ్య తమ బోర్లు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాము ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. నాలుగు నెలలుగా రేయింబవళ్లు ట్రాక్టర్లతో ఈ వ్యవమారం నడుస్తుంది. దత్తప్పగూడెం పరిధిలోని నాగుల బండ నుంచి పొడిచేడు ప్రాంతం వరకు మూసివెంట ఈ ఇసుకను తరలించి కొందరు తమ బావల వద్ద రాశులు



పోసుకుంటున్నారు. రాత్రి వేళల్లో లారీలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని అక్రమ ఇసుకను తరలింపును నిరోధించాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై మోత్కూర్ తహసిల్దార్ రాంప్రసాద్‌ను వివరణ కోరగా దత్తప్పగూడెం మూసీ వాగు నుండి అక్రమ వసుక రవాణా జరుగుతున్నట్లు తమకు రైతులు, స్థానిక ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు అందలేదని తహసిల్దార్ డి.రాంప్రసాద్ తెలిపారు.

# మండలంలో గావ్ ఛలో కాలనీ ఛలో

మోత్కూర్,ఫిబ్రవరి08, ప్రభాతవార్త:



మోత్కూర్ మున్సిపాలిటీ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో గత పది సంవత్సరాలలో సాధించిన దేశ ప్రగతిని వివరిస్తూ గావ్ ఛలో కాలనీ ఛలో కార్యక్రమం పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేపట్టిన విధానాల వల్ల ప్రపంచ దేశాలలో భారతదేశం గొప్ప దేశంగా తయారయిందని, దేశభద్రత ఆర్థిక అభివృద్ధి విషయంలో భారత్ దేశం ప్రపంచ దేశాల కంటే ముందు వరుసలో ఉందన్నారు. మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని ప్రతిపక్షాలే తేల్చి చెప్పినావే అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దొంతి నరసింహారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్, టౌన్ ఉపాధ్యక్షులు ఆరే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మరాఠి అంజయ్య, మండల నాయకులు చేకూరి మల్లేశం, ముత్తినేని తిరుమలేష్, కందకూరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు


# చేనేతకు రాష్ట్ర బడ్జెట్‌లో 1200 కోట్లు కేటాయించాలి

మోత్కూర్,ఫిబ్రవరి08, ప్రభాతవార్త:

చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం, ప్రభుత్వ పథకాల అమలుకు, రాష్ట్ర బడ్జెట్‌లో చేనేతకు 1200 కోట్లు కేటాయించాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఆయన మోత్కూరులో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.. చేనేతకు సమగ్రమైన పాలసీ రూపొందించాలని, కేంద్ర ప్రభుత్వం చేనేత ముడి సరుకులపై వేసిన డీఎస్‌టీని రద్దు చేయడానికి, రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చెయ్యాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికుని కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కోరారు.

# గావ్ చలో గర్ చలో

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని నాగారం, మాందాపురం, సంగెం గోకారాం, సుంకిషాల, నేమిలికాల్వ, గొల్నేపల్లి గ్రామాల్లో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి పదేండ్ల కాలంలో ప్రధానమంత్రి మోడీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయడానికి ఉపాధి హామీ కూలీల దగ్గరకు, ప్రతి ఇంటింటికి తిరుగుతూ వచ్చే పార్లమెంటు ఎలక్షన్‌లో బీజేపీ కమలం గుర్తుకు ఓటు వేసి మోడీకి సపోర్ట్ చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఇన్చార్జ్, భువనగిరి అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ రాచకొండ కృష్ణ, ఏలే చంద్రశేఖర్, కణతల అశోక్ రెడ్డి, బచ్చు శ్రీనివాస్, కందుల తానీషా, యాది రెడ్డి, మంద నర్సింహా, కందికట్ల లక్ష్మణ్, పోలు నాగయ్య, బర్ల సత్తయ్య, మంగ జగన్, మందుల నాగరాజు, బైరు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారికి సన్మానం

నూతనకల్,8ఫిబ్రవరి, ప్రభాతవార్త:



మండల పరిధిలోని బక్కహేమ్లా తండా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న మిషన్ భగీరథ ఏఈ అశోక్‌ను గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మూడ్ నెహ్రూనాయక్ గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గడ్డమీది శ్రీనాథ్, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు నాగు నాయక్; అంగన్వాడీ టీచర్లు పాతులోతు ఇందిరా, గుగులోతు భారతి, ఆశా కార్యకర్త గుగులోతు జ్యోతి,పాల్గొన్నారు.

# ఉద్యమాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం

మోత్కూర్,ఫిబ్రవరి08, ప్రభాతవార్త:



ఉద్యమాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని, పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బోల్లు యాదగిరి పిలుపునిచ్చారు. పార్టీ పిలుపుమేరకు గురువారం మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో ఇంటింటికి సీపీఎం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని, ఆ విధానాలను నిరశిస్తూ, ఈనెల 16న కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా చేపట్టనున్న, గ్రామీణ బంద్‌లో రైతులు, కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి చింతకింది సోమరాజు, కొంపల్లి గంగయ్య, పబ్బు హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టుపైనుండి పడి గీత కార్మికుడికి గాయాలు

నూతనకల్,8ఫిబ్రవరి, ప్రభాతవార్త:



తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా, ప్రమాదవశాత్తు జారిపడటంతో గీత కార్మికునికి గాయాలు అయిన సంఘటన మండల పరిధిలోని ఏనుబావుల గ్రామంలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెం దిన పసునూరి లక్ష్మయ్య, రోజువారదిరిగానే తాటిచెట్టు ఎక్కి దిగుతుండగా, ఒక్కసారిగా కాలు జారింది. దీంతో లక్ష్మయ్య చెట్టుపైనుండి కిందపడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన చుట్టుపక్కలవారు చికిత్సనిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు

## సూర్యాపేట వార్త

# విఠలాచార్యకు పద్మశ్రీ రావడం గర్వకారణం

రామన్నపేట, ఫిబ్రవరి8 ప్రభాతవార్త



సాహిత్యమే ఊపిరిగా గత ఐదు దశాబ్దాలుగా రచనలు చేస్తున్న కవి కూరెళ్ళ విఠలాచార్యకు ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ అవార్డు దక్కడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో గర్వకారణమని బి.జె.పి జిల్లా అధ్యక్షులు పాశం బాస్కర్ తెలిపారు. గురువారం వెల్లంకిలోని ఆయన నివాసంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన కూరెళ్ళను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరెళ్ళ ఏర్పాటు చేసిన గ్రంధాలయానికి ఎంతోమంది పరిశోధక విద్యార్థులు వస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నకిరెకల్ ఇంచార్జ నకిరెకంటి మొగులయ్య, మండల అధ్యక్షులు తాటిపాముల శివకృష్ణగౌడ్, ఏలె చంద్రశేఖర్,రాచకొండ కృష్ణ, బత్తుల జంగయ్య, రాపోలు నరేష్, తాటిపాముల లింగస్వామి, మధు శశివర్మ పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

రామన్నపేట, ఫిబ్రవరి8 ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకాన్ని అర్హులైన లబ్దిదారులు వినియోగించుకోవాలని వైస్ ఎం.పి.పి నాగటి ఉపెందర్ సూచించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరాకు సంబందించి మండలంలోని అన్ని గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్న క్రమంలో గురువారం నీర్నెంల గ్రామంలో అర్హులైన వారి నుండి దరకాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉపెందర్ మాట్లాడుతూ 200యూనిట్ల విద్యుత్‌ను వినియోగించే వినియోగదారులు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, విద్యుత్ బిల్లుల జిరాక్స్ కాపీలను ప్రతీనెలా విద్యుత్ బిల్లులు వసూలు చేసే కార్యాలయంలో అందించాలని ఆయన కోరారు.

# పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

నూతనకల్,8ఫిబ్రవరి, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎర్ర పహాడ్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర నాయకులు చల్ల తేజ సహకారంతో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ ఆధ్వర్యంలో గురువారం స్టడీ మెటీరియల్, ప్యాడ్స్, పెన్నులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వార్షిక పరీక్షలలో ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య,నాయకులు ఎర్రోడు కృష్ణయ్య, అనంతుల నాగలింగం, ఉపాధ్యాయులు ఉయ్యాల ప్రసాద్,రావుల హనుమంతు,అయోధ్య,సమత, యువజన కాంగ్రెస్ నాయకులు కొంగల నరేష్ యాదవ్, అబ్బాస్,అనంతుల వెంకటేష్, దేవరకొండ మహేష్, కొణిదల అశోక్,తదితరులు పాల్గొన్నారు.



# అర్ధరాత్రి పోలీసుల హైడ్రామా - పోలీసు స్టేషన్‌ను ముట్టడించిన బిఆర్ఎస్ శ్రేణులు

-పోలీసుల అదుపులో బిఆర్ఎస్ నేత ఇంటూరి శేఖర్-అర్ధరాత్రి నాలుగు గంటల పాటు బిఆర్ఎస్ శ్రేణులు ఆంధోళన

-ఇంటూరి శేఖర్ పై పలు సెక్షన్‌లతో కేసులు నమోదు-కాంగ్రేస్ నేతలకు అధికారం శాశ్వతం కాదు-ఎమ్మెల్సీ తాతా మధు హెచ్చరిక

నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):

పోలీసుల అత్యుత్సాహంతో చేసిన హైడ్రామా బిఆర్ఎస్ శ్రేణులకు తీవ్ర ఆగ్రహం కల్గించింది. ఫలితంగా నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌ను బుధవారం అర్ధరాత్రి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముట్టడించారు. తమ పార్టీ నాయకుడు ఇంటూరి శేఖర్‌ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసారంటూ బిఆర్ఎస్ శ్రేణులు ఆంధోళనలతో చేసిన నినాదాలు పోలీసు




స్టేషన్ పరిసరాలు దద్దరిల్లి పోయాయి. ఒక దశలో బిఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహంతో పోలీసు స్టేషన్‌లోకి చొచ్చుకు పోయారు. బుధవారం అర్ధరాత్రి 12.30 నుంచి గురువారం తెల్లవారు జామున 4-30 గంటల వరకు అంటే దాదాపు నాలుగు గంటల పాటు బిఆర్ఎస్ శ్రేణులు ఆంధోళన కొనసాగించారు. ఇందుకు సంభందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం లోని జీళ్ళచెరువు గ్రామంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంకు చెందిన దేవుని మాన్యంలో అక్రమ మట్టి త్రవ్వకాలలో బిఆర్ఎస్ నాయకుడు, డిసిసిబి డైరక్టర్ ఇంటూరి శేఖర్ కీలక పాత్ర పోషించారనే అభియోగంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జీళ్ళచెరువు గ్రామం నుంచి ఇంటూరి శేఖర్‌ను అదులోకి తీసుకున్న పోలీసులు అక్కడి నుంచి ఖమ్మం నగరంలోని పాత సిపిఆఫీసుకు తరలించి, మళ్ళీ అక్కడి



నుంచి నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించారని బిఆర్ఎస్ శ్రేణులు చెబుతున్నారు. పోలీసులు అత్యుత్సాహంతో అర్ధరాత్రి బిఆర్ఎస్ నేత ఇంటూరి శేఖర్‌ను నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో నిర్బంధించారనే సమాచారంతో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, ఖమ్మం రూరల్



మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బెల్లం వేణులతో పాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌కు తరలివచ్చి ఆందోళన కొనసాగించారు. అక్రమంగా ఇంటూరి శేఖర్‌ను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. బిఆర్ఎస్ నేత ఇంటూరి శేఖర్‌తో పాటు మరొక ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసినట్లు తెల్సింది. బిఆర్ఎస్ నేత ఇంటూరి శేఖర్‌ను ఎందుకు అరెస్టు చేసారంటూ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పోలీసులతో వాగ్వాదంకు దిగారు. చివరికి

ఇంటూరి శేఖర్ పై పోలీసులు పలు సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ ఆవరణలో స్థానిక విలేకరులతో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుడు, డిసిసిబి డైరక్టర్ ఇంటూరి శేఖర్‌ను



పోలీసులు అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డికి మద్దతుగా పని చేసిన బిఆర్ఎస్ నాయకుల పై పోలీసులు అక్రమంగా కేసులు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. అధికారం శాశ్వతం అనే భ్రమలో కాంగ్రేస్ పార్టీ నాయకులు ఉన్నారని, అధికారులకు ఇష్టం లేకపోయినా అరెస్టులు చేయిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. బెధిరిస్తుల మాదిరిగా అర్ధరాత్రి అరెస్టులు చేస్తున్నారని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. అధికార కాంగ్రేస్ పార్టీకి నాయకులకు అడుగులకు మడుగులొత్తే అధికారులు భవిష్యత్‌లో ఇబ్బంది పడతారని ఆయన చెప్పారు. ముందుగా నోటీసులు ఇవ్వకుండా ఇంటూరి శేఖర్‌ను అరెస్టు చేయడమేమిటని ఆయన ప్రశ్నించారు. అధికారం శాశ్వితం అనుకునే కాంగ్రేస్ నాయకులకు ప్రజలే తగిన బుద్ది చెబుతారని ఆయన హెచ్చరించారు.

# నరేంద్రమోడి పిఎం కావడం ఖాయం

నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):



మరొక పర్యాయం కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని బిజెపి కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ వెల్లడించారు. బిజెపి పార్టీ గావ్ ఛలో, భస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా గురువారం అనాసాగరం గ్రామం నందు 266వ బూత్‌కు సంభందించిన బిజెపి పార్టీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిధి చావా కిరణ్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన చెప్పారు. గడప గడపకు బిజెపి శ్రేణులు వెళ్ళి పార్టీ కార్యక్రమాలను వివరిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఆయన చెప్పారు. విశ్వకర్మ యోజన, కిసాన్ సమ్మాన్‌నిధి, సుకన్య యోజన, అటల్‌జీ ఫెన్షన్ యోజన, ముద్ర యోజన, అయోధ్య రామ మందిరం నిర్మాణం తదితర అంశాలను ఆయన గ్రామస్తులకు వివరించి చెప్పారు. ఈ సందర్భంగా వయోవృద్ధుడు తాటికొండ పిచ్చయ్య దంపతులకు శాలువా కప్పి ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు కోటి హనుమంతరావు, బూత్ కమిటి అధ్యక్షుడు షేక్.నాగుల్‌మీరా, నేలకొండపల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శులు పాగర్తి సుధాకర్, సూరేపల్లి జ్ఞానరత్నం, బిజెపి గిరిజనమోర్చా మండల నాయకుడు దేవులనాయక్, బిజెపి యువమోర్చా మండల కమిటి అధ్యక్షుడు తోగాటి నాగాచారి, అనాసాగరం గ్రామ బిజెపి నాయకులు గొనుగుంట్ల అనిల్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):



గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఐఎఫ్‌టియు అనుభంద తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు డిమాండ్ చేసారు. గురువారం నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డికి ఐఎఫ్‌టియు అనుభంద తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధి బృందం వినతిప త్రం అందచేసారు. రామదాసు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వర్కర్ల మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఇఎస్ఐ, గ్రాట్యుటీ అమలు చేయాలని చెప్పారు. ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో గ్రామ పంచాయతీ వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్‌కే.రహమతుల్లా, పొట్టపింజర బాబు, వీరబాబు, రేగళ్ళ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## భక్తరామదాస మందిరాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వర్

నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):



భక్తరామదాసు జన్మస్థలమైన నేలకొండపల్లి లోని భక్తరామదాస ధ్యాన మందిరంను గురువారం మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ నాగేశ్వర్ దంపతులు సందర్శించి ప్రత్యేక పూజలు చేసారు. భక్తరామదాస ధ్యాన మందిరం విశిష్టతను, చరిత్రను వారు అడిగి తెలుసుకున్నారు. ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను భక్తరామదాస విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్యుడు పెండ్యాల వాసుదేవరావులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రొఫెసర్ నాగేశ్వర్‌కు భక్తరామదాసు మెమెంటోను భక్తరామదాస ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రి రమేష్ అందచేసారు.

## బాధిత కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేత



నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):

అమ్మగూడెం గ్రామంకు చెందిన దివ్యాంగుల నాయకుడు పసుపులేటి రామారావు ఇటీవల మృతి చెందారు. ఈ మృతిని పురస్కరించుకుని గురువారంమృతుడు రామారావు కుటుంబ సభ్యులకు రూ.10వేలు నగదును టిడిజేఏసి సంఘం నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పివి చలమయ్య ఆర్థిక సహాయంగా అందచేసారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఆయన సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిజేఏసి సంఘం మండల ఉపాధ్యక్షుడు బాజీ రామకృష్ణ, కార్యదర్శి రామారావు, నాయకులు భాస్కరరావు, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, కుమ్మరి లక్ష్మయ్య, శంకర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతను వెలికి తీసేందుకే టాలెంట్ టెస్ట్

నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):

విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు, భయాన్ని తగ్గించేందుకు ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ పోటీలు ఎంతో ఉపయోగపడతాయని నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ రమేష్ వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ పోటీలపోస్టర్‌లను ఆపాఠశాల హెచ్ఎం రమేష్, ఉపాధ్యాయ బృందం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్, నాయకులు చెరుకుపల్లి రాజు, ఎస్‌కే.మౌలానా, హరీష్, గణేష్ , సలీం తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం కోసం వాటర్ ట్యాంక్ ఎక్కిన బాధితులు



నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):

తమకు న్యాయం చెయ్యాలంటూ గువ్వలగూడెం గ్రామంకు చెందిన మల్లెల పార్వతి, మందడపు చంద్రకళ, ముప్పాళ్ళ ఉపేందర్ గురువారం గ్రామం లోని వాటర్ ట్యాంక్ ఎక్కి డిమాండ్ చేస్తూ ఆంధోళన చేసారు. తమకు న్యాయం జరిగేంతవ వరకు వాటర్ ట్యాంక్ దిగేదే లేదని తెల్పి చెప్పారు. బాధితులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గువ్వలగూడెం గ్రామంకు చెందిన వేముల రంగయ్య అలియాస్ పాలడుగు రంగయ్య పెట్టిన గోల్డ్‌స్కీంతో ఆకర్షితులైన అదే గ్రామంకు చెందిన కొంతమంది మహిళలు, పురుషుల నుంచి గత ఏడాదిగా ప్రతి నెల డబ్బులు వసూళ్ళు చేసినట్లు వారు తెలిపారు. ప్రతి నెల డబ్బులు చెల్లించినందుకు గాను ప్రతిఫలంగా బంగారాన్ని ఇవ్వనున్నట్లు చెప్పారు. బంగారం పై ఉన్న మోజుతో గోల్డ్‌స్కీం లో నెలనెల డబ్బులు చెల్లించినట్లు బాధితులు చెప్పారు. డబ్బులు చెల్లించి ఏడాది కావస్తున్నా బంగారం ఇవ్వకపోవడంతో బాధితులు మల్లెల పార్వతి, మందడపు చంద్రకళ, ముప్పాళ్ళ ఉపేందర్ గోల్డ్‌స్కీం రంగయ్యను గట్టిగా నిలదీసారు. ఖమ్మం లోని గోల్డ్ స్కీం యజమాని ఐపి పెట్టారని, తానేమి చేయలేనంటూ రంగయ్య చేతులు ఎత్తేసాడని వారు చెప్పారు. దీంతో తీవ్ర ఆంధోళనకు గురైన సదరు గోల్డ్‌స్కీం బాధితులు గ్రామంలోని వాటర్ ట్యాంక్ ఎక్కి న్యాయం కోసం ఆంధోళన చేసారు. తమకు న్యాయం జరిగేంత వరకు వాటర్ ట్యాంక్ దిగమని వారు భీష్మించుకున్నారు. ఈ విషయం తెల్సిన వెంటనే నేలకొండపల్లి ఎస్సై బి.సతీష్ ఘటనా స్థలంకు చేరుకుని బాధితులకు న్యాయం చేస్తానని హమీ ఇవ్వడంతో బాధితులు మల్లెల పార్వతి, మందడపు చంద్రకళ, ముప్పాళ్ళ ఉపేందర్ వాటర్ ట్యాంక్ దిగటంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

# దాతల చేయూతతో మెరుగైన ఫలితాలు సాధించాలి

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే నిరుపేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు దాతల సహకారంతో మెరుగైన ఫలితాలు సాధించాలని మండల విద్యాధికారి చత్రునాయక్ అన్నారు. ఆయన గురువారం నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్‌క్లబ్ సభ్యులు, దాతలు మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి సహకారంతో మూడు మండలాలు నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అదనపు తరగతి గదుల నిర్వహణ సమయంలో ఏర్పాటు చేసే అల్పాహారం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులు అర్థాకలితో వస్తున్నందున రాగిజావ పంపిణీ చేస్తున్నట్లు 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉదయం, సాయంత్రం దాతల సహకారంతో ఏర్పాటుచేసే అల్పాహారంతో స్ఫూర్తి పెంపొందించుకొని మెరుగైన ఫలితాలుసాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధానోపాధ్యాయులు, లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ పేద విద్యార్థుల సహాయార్థం మూడు మండలాల్లోని పాఠశాలల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిందని, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుందని భావించి వారికి ఉదయం, సాయంత్రం నిర్వహిస్తున్న అదనపు తరగతుల సమయంలో అల్పాహారాన్ని క్లబ్ సభ్యులు మరియు దాతల సహకారంతో అందించడం విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతుందని దీంతో విద్యార్థుల హాజరుశాతం కూడా పెరుగుతుందన్నారు. అలాగే ఆహారం పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొనిఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి జిలకర రామస్వామి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పి. సత్యనారాయణరెడ్డి, ఎల్.శ్రీనివాస రావు, ఎం.బాలునాయక్, ఉపేందర్, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, సివి.రావు, దాతలు సీతారాములు, రాచకొండ శ్రీనివాసరావు, చిదురాళ్ల ఉపేందర్, వెంపటి వెంకటేశ్వర్లు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, యాద ఈశ్వరయ్య, క్లబ్ ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణరెడ్డి, సభ్యులు గంట రంగారెడ్డి, యారవ సురేష్, కొణతం సైదిరెడ్డి, ఉపాధ్యాయులు వై.నరసకుమారి, పి.పద్మావతి, మాతంగి సైదులు, శౌరి, వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, నర్సింహారావు, మాధవి, కళ్యాణి, రవి, కృష్ణప్రసాద్, శ్రీనివాసరావు, స్రవంతి, లాల్‌సాహెబ్, విజయలక్ష్మి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు సక్రమంగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

విద్యార్థులు సక్రమంగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని నేరేడుచర్ల మండల విద్యాధికారి చత్రునాయక్ అన్నారు. నేరేడుచర్ల మండలంలోని రామగిరి వద్దగల మహాత్మ జ్యోతిరావుపూలే బిసి బాలికల గురుకుల విద్యాలయంలో బుధవారం రాత్రి ఫేర్‌వెల్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో విద్యతోనే మంచి భవిష్యత్ ఉంటుందని చదువు చెప్పిన గురువులకు, తల్లిదండ్రులకు విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి పేరు తేవాలని కోరారు. గుడుగుంట్లపాలెం ఎంపిటిసి దొంగల వెంకటయ్య, మాజీ సర్పంచ్ బూచిపల్లి వెంకటరెడ్డిలు మాట్లాడుతూ పాలకీడు మండలంలోని గుడుగుంట్లపాలెంలో బిసి గురుకుల నిర్మాణం కోసం స్థలం గుర్తించామని, దానిని ఇప్పటికే చదును చేయడం జరిగిందని ఆ స్థలంలో త్వరలోనే ప్రభుత్వం నుంచి భవన నిర్మాణం చేస్తామన్నారు. ఈ పాఠశాల నుండి వివిధ ప్రోగ్రామ్‌లలో పాల్గొని బహుమతులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత, ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ సిహెచ్.రేణుక, వార్డెన్ త్రివేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సిఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలపట్ల నిరసన

తిపురారం,8ఫిబ్రవరి,ప్రభాతవార్త:



ప్రజల సంక్షేమ,అభివృద్ధితోపాటు ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఏర్పడిన ప్రజా ప్రభుత్వ అధినేత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిపై బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలపట్ల యువజన కాంగ్రెస్ నిరసన వ్యక్తం చేసింది.గురువారం స్థానిక మండల కేంద్రంలో కోదాడ-జడ్చర్ల ప్రధాన రహదారిపై బాల్క సుమన్ దిష్టిబొమ్మను యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ సాధన నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కసిరెడ్డి నరేష్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పిలి రవిలు మాట్లాడుతూ అధికారం పోయిందని అక్కసుతో విచక్షణ కోల్పోయి అవాకులు చెవాకులు పేలుతున్న మీకు ప్రజా క్షేత్రంలో తగిన బుద్ధి చెబుతామన్నారు.ఈ కార్యక్రమంలో తిపురారం కాంగ్రెస్‌పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అనుముల వెంకటరెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చిలుముల శీను,యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి సలికంటి బాలకృష్ణ, నాయకులు లక్ష్మణ్, సైదులు,పండు, నజీమ్, సింగం శంకర్,రవి,వేణు,నాగరాజు, బాబు,సతీష్, రామలింగం,తదితరులు ఉన్నారు.

# సాయిబాబా మందిరానికి రూ.5,116ల విరాళం అందజేత

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



హుజూర్ నగర్ నియోజకవర్గం గరిడేపల్లి మండలం కాలువపల్లి గ్రామంలో నిర్మితమవుతున్న సాయిబాబా మందిరానికి హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన వాసవి సేవ అధ్యక్షుడు ముక్కా వృద్ధికుమార్ రూ.5,116లు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో షిర్డీ సాయిబాబా దేవాలయ చైర్మన్ ముక్క ధనేష్, 4వ వార్డు కౌన్సిలర్ ఒరుగంటి నాగేశ్వరరావు, వాసవి సేవ మహిళ అధ్యక్షురాలు తమ్మన సుజాత పాల్గొన్నారు.

# జెడ్పీ సిఈవో ఆకస్మిక తనిఖీ

పెన్‌పహాడ్,8ఫిబ్రవరి, ప్రభాతవార్త:

మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో ప్రజా పాలన అభయహస్తం ఆరు గ్యారెంటీల్లో భాగంగా రూ.500 సబ్సిడి గ్యాస్ లబ్దిదారుల యాప్‌ను జడ్పీ సిఈవో ,సూర్యాపేట నియోజకవర్గం ప్రత్యేక అధికారి సురేష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.ప్రభుత్వం చేపడుతున్న అభయ హస్తం ద్వారా అందించే గ్యాస్‌కు అర్హులైన లబ్దిదారుల నమోదు కార్యక్రమాన్ని మహిళలకు అందేలా చూడాలన్నారు. గ్యాస్ కస్టమర్ ఐడి నెంబర్ ఎంట్రీ విధానాన్ని పర్యవేక్షించారు. అనంతరం సూచనలు,సలహాలు అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అఖిల్ పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త



# స్పందన జూనియర్ కళాశాలలో ఘనంగా ఫేర్‌వెల్ డే

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త




నేరేడుచర్లలోని స్పందన జూనియర్ కళాశాలలో గురువారం ఫేర్‌వెల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎడవెల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 28నుంచి జరగనున్న వార్షిక పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించాలని, కష్టపడి విద్యను అభ్యసిస్తే జీవితంలో స్థిరపడవచ్చన్నారు. అనంతరం పలు సినీ గేయాలకు, పాటలకు విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, అధ్యాపకులు చామకూరి సతీష్, ఇంద్ల శ్రీధర్, ఆంజనేయులు, చారి, నాగప్రసాద్, నగేష్, లింగారెడ్డి, కళాశాల సిబ్బంది నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.


# 33వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల, బాలికల కబడ్డీ జట్ల ఎంపిక

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

చింతలపాలెంలో ఈనెల 16 నుండి 19వరకు జరగబోయే 33వ సబ్ జూనియర్ తెలంగాణ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలకు సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11న ఆదివారం ఉదయం 10గం.లకు గవర్నమెంట్ హైస్కూల్ హుజూర్‌నగర్ నందు జిల్లా సబ్ జూనియర్ బాల బాలికల జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బెల్లంకొండ రాంచందర్‌గౌడ్, నామా నర్సింహారావు తెలిపారు. ఈ ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు 16 సంవత్సరాలలోపు వయసు కలిగి ఉండి 55 కేజీలలోపు బరువు కలిగి ఉండాలని, ఎంపిక కోసం ఆధార్‌కార్డు జీరాక్స్ వెంట తీసుకురావాలని కోరారు. ఇతర వివరాల కోసం సెల్: 7386850775, 9912381165 నెంబర్లకు కాల్ చేయాలని కోరారు.

# ఆస్ట్రోనాట్ మిషన్‌కి ఎంపికైన మోహన్‌సాయికి అభినందనలు

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మోహనసాయి మార్చి నెలలో పోలెండ్ దేశంలో లునారేస్ రీసెర్చ్ స్టేషన్‌కి 25 రోజుల శిక్షణకుగాను లునారేస్ అనలాగ్ ఆస్ట్రోనాట్ మిషన్‌కి రెండవసారి ఎంపిక కావడంతో హుజూర్‌నగర్ మున్సిపాల్టీ 3వ వార్డు కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి గురువారం మోహన్‌సాయి, ఆయన తండ్రి ఆకుల శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంపత్‌రెడ్డి మాట్లాడుతూ సాధారణ మధ్యతరగతి కుటుంబానికి చెందిన మోహన్‌సాయి పట్టుదలతో తను అనుకున్న లక్ష్యాన్ని సాధించి భవిష్యత్‌లో దేశానికి మరిన్ని సేవలు చేయాలని ఆకాంక్షించారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

### -మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య

వేములపల్లి,ఫిబ్రవరి08, ప్రభాతవార్త: ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం వేములపల్లి గ్రామపంచాయతీ దుర్గానగర్‌లో చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పారిశుధ్య పనులను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షణక ుగాను ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమ ంలో గ్రామాల్లోని పరిశుధ్య పనులను ప్రత్యేక దృష్టితో పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో విధులను శుభ్రం చేసి మురుగునీటి కాల్వలలో పూడికను తీసి గుంతలను పూడ్చి వేసి ఎక్కడ నీరు నిల్వకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలు తమ చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేల చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాస శర్మ, ఎంపీడీఓ, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి అరివెండ్ల జానయ్య, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి, వేములపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి గజగంటి శ్రవణ్, బిల్ కలెక్టర్ నరేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని ఖాయం

### -మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

శాలిగౌరారం,ఫిబ్రవరి08, ప్రభాతవార్త: నరేంద్ర మోడీ మూడో సారి ప్రధాన మంత్రి కావడం ఖాయమని భువనగిరి మాజీ ఎంపి, రాష్ట్ర బీజేపీ నాయకులు బూర నర్సయ్య గౌడ్ అన్నారు. గురువారం శాలిగౌరారం మండల కేంద్రంలో ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందిన రైతు జోగు మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు. మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.. స్వాతంత్ర సిద్ధంచిన నాటి నుండి ఏ ప్రధాని చేయని సంక్షేమ, అభివృద్ధిని మోడీ చేసి చూపించారన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత మోడీ ప్రభుత్వంకు దక్కిందన్నారు. భారత దేశ ఔనత్యంను ప్రపంచం గుర్తుంచేలా ప్రధాని మోడీ ఎంతో కృషి చేశాడాని అన్నారు. అయోధ్యలో శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ చేయడం ద్వారా ప్రజల కలలను మోడీ నెరవేర్చారన్నారు. దీంతో మోడీ ప్రభుత్వ జానాధరణతో పాటు విశ్వసనీయత పెరిగిందని అన్నారు. ప్రస్తుతం బీజేపీ గాలి వీస్తుందని, రేపటి లోకసభ ఎన్నికల్లో బిజేపీకి రాష్ట్రంలో 12, దేశంలో 400పైగా ఎంపి సీట్లు గెలుచుకొని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని అవుతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం, నాగారం మండల బీజేపీ అధ్యక్షులు జమ్ము రమేష్, మొల్కపురి చిరంజీవి, ఎంపీటీసీ జోగు సైదమ్మ శ్రీనివాస్, నాయకులు గిరిగాని యాదగిరి, మాదగోని వెంకన్న, నిమ్మల సురేష్, అర్జున్, భూపతి వేణు, జెన్ కెమెస్ట్రీ చైర్మెన్ జమ్ము నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

### -యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్

మోత్కూర్,ఫిబ్రవరి08, ప్రభాతవార్త: నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌లు చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరి ంచుకోవాలని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ముందుల సురేష్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలతో పాల్గొని వారు మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలు రాష్ట్రాన్ని బీఆర్ఎస్ నాయకులు లూటీ చేసి అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీ వారిదేనని, ఓటమిని జీర్ణించుకోలేకనే ఇలాంటి విమర్శలు చేస్తున్నారని, సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్‌లకు లేదన్నారు. వారు చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పి వెనక్కి తీసుకోవాలని, లేనియెడల నియోజకవర్గంలో వారిని తిరగనియ్యమని హెచ్చరించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తుందన్నారు.



# గావ్ ఛలో-బస్తీ ఛలో ఫిరుకో మోడీకు ప్రధాని కరో

### -నూకల నర్సింహారెడ్డి

చింతపల్లి,ఫిబ్రవరి08, ప్రభాతవార్త: ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు నూకల నర్సింహారెడ్డి కార్యకర్తలకు సూచించారు. గురువారం గావ్ ఛలో-బస్తీ ఛలో(పల్లెకు పోదాం, వార్డుకు పోదాం) అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం చింతపల్లి మండలం కుర్మపల్లి గ్రామానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై గ్రామంఓల గడపగడపకు తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందికి, సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. గావ్ ఛలో-బస్తీ ఛలో ఫిరుకో మోడీకు ప్రధాని కరో అనే నినాదంతో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, మాజీ సర్పంచ్, బీజేపీ రాష్ట్ర నాయకులు సమ్మిడి విజయరామ్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు దావ శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షులు శివర్ల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్, వనంశశి, బజారు మల్లికార్జున్, దుర్గి అమర్నాథ్, పట్నం వెంకటయ్య, బోరం సోమయ్య, భోజనం నరేష్, బూత్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## తుంగతుర్తి వార్త

# దాచారంలో పశువులకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం

మాడ్గులపల్లి,ఫిబ్రవరి08, ప్రభాతవార్త:



పశువైద్యశాల మాడ్గులపల్లి ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని దాచారం గ్రామంలో ఆవులు, గేదెలలో గర్భకోశ చికిత్స శిబిరంను నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామంఓలని 48 గేదెలు, 22 ఆవులకు ప్రత్యేక చూడి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఎదకురాని పశువులకు చికిత్సలు చేసి ఎదకువచ్చేందుకు అవసరమైన మందులను ఇవ్వడం జరిగింది. దూడలకు నట్టల నివారణ మందులను త్రాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాడ్గులపల్లి విఏఎస్ పివిసి డాక్టర్ ఆర్.వినయ్‌కుమార్, తుమ్మడం విఏఎస్పివిసి డాక్టర్ మేగ్యా నాయక్, పశువైద్య సిబ్బంది జెవివో శ్రీలత, ఓఎస్ జయమ్మ, గోపాల మిత్రలు, పశుమిత్రలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి

మాడ్గులపల్లి ,ఫిబ్రవరి08, ప్రభాతవార్త: ఇటీవల మండలంలోని ఆగ ామో ్యార్ గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు మల్లెబోయిన లిం గయ్య, మల్లెబోయిన పెంటమ్మ అన ారోగ్యం కారణంగా తీవ్ర మన ‌స్థాపనికి గురై ఈనెల 5న పురుగుల మందు సేవిం చిగా లింగయ్య అక్కడికక్కడే మృతి చెందిన విషయం విధితంకాగా నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చిక ిత్స పొందుతున్న మల్లెబోయిన పెంటమ్మ(75) ఆరగ్యో పరిస్థితి విష మించడంతో గురువారం మృతి చెందినట్లు కైగూరి నరేష్ తెలిపారు. మృతురాలి కుమార్తె మంగ పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# బాల్క సుమన్ దిష్టి బొమ్మ దగ్ధం

మోత్కూర్,ఫిబ్రవరి08, ప్రభాతవార్త: మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ మీటింగ్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్‌పై కేసు నమోదు చేయాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేసి, స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలిపెద్ది మల్లా రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు మందుల సురేస్, కారుపోతుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొణతం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో రాజకీయ జోక్యంతో డిపెండెంట్‌లకు అపాయింట్మెంట్ ఆర్డర్‌లు ఇచ్చే విధానాన్ని వ్యతిరేకిస్తున్నాం

– గుర్తింపు సంఘం ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

సింగరేణిలో నూతనంగా అపాయింట్మెంట్ అయ్యే డిపెండెంట్‌లకు యాజమాన్యం రాజకీయ జోక్యంతో హైదరాబాద్‌లో ఆర్డర్‌లు ఇవ్వడానికి గుర్తింపు సంఘం ఎఐటియుసి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ పేర్కొన్నారు. గురువారం గోదావరి ఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి ఆర్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో మెడికల్ అన్‌ఫిట్ గానీ లేదా సర్వీస్‌లో వివిధ కారణాల వల్ల మరణించిన కార్మికుల వారసులకు డిపెండెంట్ స్కీం కింద గత కొన్ని దశాబ్దాలుగా యాజమాన్యం అపాయింట్మెంట్ ఆర్డర్‌లు ఏరియా జిఎం కార్యాలయాల్లో ఇచ్చే వారని, దానిని గత గుర్తింపు సంఘం టిబిజికెఎస్ యూనియన్ కూడా రాజకీయ జోక్యాన్ని ప్రవేశ పెట్టి ఆర్డర్‌లు ఏరియాల వారిగా ఇవ్వడం మొదలైందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం సింగరేణిలో విపరీత రాజకీయ జోక్యం వల్లనే కంపెనీ ఆర్థికంగా దివాళా తీసిందని ఆయన తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని తగ్గించాలని, సంస్థకు నిర్వహణ విషయంలో స్వేచ్ఛ ఇవ్వాలని, ఆర్థికంగా నష్టం చేసే విధానాన్ని మానుకోవాలని ఆయన అన్నారు. అదేవిధంగా పదవీ విరమణ చేసిన కార్మికులకు నెలలు గడిచిన




యాజమాన్యం వారికి రావాల్సిన టెర్మినల్ బెనిఫిట్స్ ఇవ్వడం లేదని, ఇప్పటికైనా వారికి వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా సింగరేణిలో సర్ఫేస్‌లో విధులు నిర్వహించేందుకు యాజమాన్యం జనరల్ మజ్దూర్‌లకు, ఎలక్ట్రీషియన్‌లకు, ఫిట్టర్‌లకు సెలెక్ట్ చేసి లిస్ట్ వేశారని, కానీ జనరల మజ్దూర్‌లకు కౌన్సెలింగ్ ద్వారా సర్ఫేస్‌లో పోస్టింగ్ ఆర్డర్‌లు ఇచ్చారని, కానీ ఎలక్ట్రీషియన్‌లకు, ఫిట్టర్‌లకు సర్ఫేస్‌లో ఇవ్వలేదని, వారికి కూడా కౌన్సెలింగ్ నిర్వహించి, పోస్టింగ్ ఆర్డర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు రంగు శ్రీనివాస్, ఎస్.వెంకట్ రెడ్డి, సిర్ర మల్లికార్జున్, ఎం.ఎ.గౌస్, తాని రాజబాబు, బండారి శ్రీనివాస్, సదా మల్లేష్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులున్నారు.

## అయోధ్య దర్శనానికి తరలిన బిజెపి శ్రేణులు

– జెండా ఊపి సాగనంపిన జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ

*వేములవాడ, ప్రభాతవార్త.*



అయోధ్యలో నిర్మితమైన దివ్య భవ్య రామ మందిర నిర్మాణం, ప్రాణ ప్రతిష్ట అనంతరం శ్రీ బాల రాముని దర్శనానికి బిజెపి పార్టీ చొరవతో పార్లమెంట్ నియోజక వర్గం వారిగా ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయడంతో వేములవాడ నియోజక వర్గ బిజెపి నాయకులు, కార్యకర్తలు అయోధ్య రామయ్య దర్శనానికి బస్సులో గురువారం రైల్వే స్టేషన్ బయలు దేరే ముందు జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, నాయకులు పాల్గొన్నారు.

## కాన్షిరాంకు భారత రత్న ఇవ్వాలి

– మార్చి 4న భీమ్ జ్యోతి ర్యాలీ

– పోస్టర్లు ఆవిష్కరించిన కాన్షిరాం సోదరి

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*

అట్టడుగు జాతులను ఏకం చేసి బహుజన రాజ్యాధికారం వైపు నడిపించిన మాన్యవార్ కాన్షిరాంకు భారత రత్న అత్యున్నత పురస్కారం ఇవ్వాలని మాదిగ శక్తి వ్యవస్థాపకుడు బొంకూరి సురేందర్ సన్నీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్చి 4న పెద్దపల్లిలో మాదిగ శక్తి భీం జ్యోతి ర్యాలీ నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు. ర్యాలీ పోస్టర్లను పంజాబ్ రాష్ట్రం బుంగా సాహిబ్ గ్రామంలో కాన్షిరాం సోదరీ స్వరన్ కౌర్ చేతుల మీదుగా బుధ వారం విడుదల చేశారు. ఈ సందర్భంగా స్వరన్‌కు నూతన వస్త్రాలు అందించి, సత్కరించారు. అనంతరం సన్నీ మాట్లాడుతూ మాదిగలను కేవలం ఓటు బ్యాంక్ గానే వాడుకోకుండా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో



అన్ని రాజకీయ పార్టీలు తెలంగాణలో రెండు పార్లమెంట్ స్థానాలను కేటాయించా లని డిమాండ్ చేశారు. ఆయన వెంట జిల్లా కన్వీనర్ కల్లెపల్లి రవి, కో కన్వీనర్ ఈదునూరి ప్రేమ్ కుమార్, స్వరన్ కుటుంబ సభ్యులున్నారు.

## రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

*వేములవాడ, ప్రభాతవార్త.*



ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ కుమార్ అన్నారు. రాజరాజేశ్వర స్వామి ఆలయం ముందు రోడ్డు భద్రతపై ట్రాఫిక్ ఎస్ఐ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. అతి వేగంగా డ్రైవింగ్ చేయొద్దని, రాంగ్ రూట్‌లో ప్రయాణించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహకార సంఘం ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

– పశు వైద్యాధికారి సంతోష్

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండల యాదవ సంఘంలో ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహకార సంఘం ఎన్నికలపై మండలంలోని ఆయా గ్రామాల సొసైటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులతో వెటర్నరీ డాక్టర్ సంతోష్ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ సంతోష్ సొసైటీ రికార్డులను తనిఖీ చేసి మాట్లాడారు. త్వరలో జరుగబోయే సొసైటీ ఎన్నికల కోసం గొల్ల, కురుమలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దీని కోసం గ్రామ సొసైటీ సంఘాల ఎన్నికలను, ఓటర్ లిస్ట్, ప్రణాళికను రూపొందించుకోవాలని, సొసైటీ నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో మండల యాదవ సంఘం అధ్యక్షులు గోగు మల్లేశం యాదవ్, ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్, గౌరవ అధ్యక్షులు బండి దేవేందర్ యాదవ్, మండల యాదవ సంఘం సొసైటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి జూనియర్ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ డే సంబురాలు

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



పెద్దపల్లి పట్టణంలోని ఆర్య వైశ్య భవనంలో గురువారం గాయత్రి జూనియర్ కళాశాలలో ద్వితీయయ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపల్ సురేష్, వెంకట్ జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థులను ఉద్దేశించి గాయత్రి విద్యా సంస్థ చైర్మన్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యా దశలో మీరు మంచి విజయం సాధించినట్లయితే ఉన్నతమైన విద్యకై అర్హత పొంది మంచి ఉద్యోగ స్థాయిలో నిచిలి మీ కళాశాలకు, అధ్యాపకులకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని చెప్పారు. అంతేగాక మార్చిలో జరిగే ఎగ్జామ్స్‌కు అందరూ బాగాచదివి ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. తరువాత విద్యార్థినీ, విద్యార్థులు రంగు రంగుల డ్రెస్సులతో ఆట పాటలతో పలువురిని ఆనందపరిచేలా సాంస్కృతిక కార్యక్రమాలతో ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకుంటూ డ్యాన్స్‌లతో ఆనందంతో ఉత్సాహ పరిచారు. కళాశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ విప్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రూరల్ సిఐ శ్రీనివాస్

*వేములవాడ, ప్రభాతవార్త.*



వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా నియామకమైన మందాటి శ్రీనివాస్ గురువారం వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. బాధ్యతగా ప్రవర్తిస్తూ ప్రజల్లో మన్ననలు పొందాలని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తూ పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం చేకూర్చే విధంగా విధులు నిర్వర్తించాలని రూరల్ సిఐకి ఎమ్మెల్యే సూచించారు.

## బీఏసీ మెంబర్‌గా ప్రభుత్వ విప్ అయిలయ్య



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** తెలంగాణ శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ మెంబర్‌గా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ నియమించారు. బుధవారం అసెంబ్లీ సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను సభ వ్యవహారాల సలహా కమిటీ మెంబర్‌గా నియమించారు. వీరితో పాటు చైర్మన్‌గా గడ్డం ప్రసాద్, మిగతా తొమ్మిది మంది శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ సభ్యులుగా నియమించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, కడియం శ్రీహరి, అక్బరుద్దీన్ ఓవైసీ, కూనంనేని సాంబశివరావు సభ్యులుగా నియమించారు.

## జింక మృతి అనేక అనుమానాలు



**నాగార్జునసాగర్, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త:** నా గా ర్జు న సా గ ర్ సమ్మక్క,సారక్క వద్ద నూతనంగా నిర్మించిన ఏకో ఫారెస్ట్‌లో గత నాలుగు రోజుల క్రితం జింకలను ఫారెస్ట్‌లో వదిలిన అధికారులు గురువారం రోజు తెల్లవారుజామున తిరుమల్లయ్య గుట్ట సమీపంలో రహదారి మీదకి వచ్చినప్పుడు వీధికుక్కలు వెంటపడి హతమార్చినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు సమాచారం మేరకు విషయం తెలుసుకున్న అధికారులు పంచినామా చేసి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జింక మృతికి అధికారుల నిర్లక్ష్యమే కారణమా నాగార్జునసాగర్ అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఏకో ప్రాజెక్టులో జింక మృతి చెందడం అనుమానాలకు తావిస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అర్బన్ పార్కులను లక్షలాది రూపాయలతో అభివృద్ధి చేసి అందులో ఉంటున్న వన్యప్రాణులను సంరక్షించడంలో అధికారులు విఫలం అవ్వడంతో విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా అధికారులు ఉన్న వన్యప్రాణులను సంరక్షించడంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని వన్నె ప్రాణుల ప్రేమికులు అంటున్నారు.

## ఈనెల 29లోపు సిఎంఆర్ బియ్యం అందించాలి

–గడుపులోపు ఇవ్వని మిల్లర్లపై చర్యలు

–జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు



**ప్రభాతవార్త, సూర్యాపేట :** ప్రభుత్వం నిర్దేశించిన ఈనెల 29లోపు గడువులోపు 2022-23 సీఎంఆర్ అందించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు రైస్ మిల్లర్లను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని విసి హాలు నందు గురువారం ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డితో కలిసి కస్టమ్ మిల్లింగ్ రైస్‌పై సివిల్ సప్లయ్ అధికారులు, మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంఆర్ అందించడంలో మిల్లర్లు నిర్లక్ష్యం వహించవద్దన్నారు. ఈనెల 29 వరకు ప్రభుత్వం గడువు విధించిందని, ఈ లోపు పెండింగ్ బియ్యం ఎఫ్‌సిఐకి అందించాలని సూచించారు. ఈనెల 29 నాటికి బియ్యం ఇవ్వని మిల్లులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఎస్ఓ మోహన్‌బాబు, సివిల్ సప్లయ్ మేనేజర్ రాంపతినాయక్, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమనర్సయ్య, మిల్లర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన కేతేపల్లి పోలీస్‌లు

**కేతేపల్లి, ఫిబ్రవరి 08,ప్రభాతవార్త:** ఇప్పలగూడెం, కేతేపల్లి మండలానికి చెందిన వంటల సైదులు హత్య కేసు కేతేపల్లి పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. నల్లగొండ డిఎస్‌పి లక్ష్మినారాయణ తెలిపిన వివరాల ప్రకారం వంటల సైదులు తండ్రి జానయ్య హత్య చేసిశారని మృతుని కొడుకు చందు కేతేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైమ్ నెం. 15/2024 యు/ఎస్ 302 ఐపిసి సెక్షన్ కింద కేసు నమోదు చేసి విచారణ చేయగా అదే గ్రామానికి చెందిన మోదాల శ్రవణ్‌కుమార్‌కు చెందిన వ్యవసాయ భూమిలో మృతుడుకూలి పని నిమిత్తం వెళ్ళేవాడు అదే సమయంలో శ్రవణ్ భార్యతో సైదులు చనువుగా ఉండేవాడు, దీనితో శ్రవణ్ తన భార్యతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడని అనుమానం కలిగి అతనిపై కోపం పెంచుకొని జరిగిన విషయం తన సొంత బామ్మర్ది అయిన కుడకుడ గ్రామానికి చెందిన బండారి వెంకటేశ్వర్లు వెంకట్‌కు చెప్పి ఎలాగైన సైదులును చంపాలని చెప్పగా అందుకు ఒప్పుకున్నాడు. తేది 2.2.2024 రోజున మోదాల శ్రవణ్‌కుమార్, తన బామ్మర్ది అయిన వెంకటేష్, సైదులును చంపుటకు ఒక పథకం వేసుకొని మృతుడిని చంపుటకు అతని కదలికలు తెలుసుకొనుటకు అదే గ్రామంలో నివాసం ఉంటున్న వెంకటేష్ యొక్క బాబాయి కొడుకు అయిన బండారి సాయి కుమార్‌ను కలిసి మృతున్ని చంపే పథకం చెప్పి అందుకు తన సహాయం కవాలని అడగగ అందుకు సాయికుమార్ ఒప్పుకున్నాడు. అందరూ కలిసి ఊర్లో శ్రవణ్‌కుమార్ యొక్క వ్యవసాయ భూమి వద్ద మందు బీర్లు తాగి తమ పథకంలో భాగంగా సైదులు చంపుటకు వ్యవసాయం పొలం వద్ద పొలం పనిముట్లకు వాడే ఇనుప సుత్తెను తమ బండిలో పెట్టుకున్నారు. రాత్రి 7.30 గంటల సమయంలో మృతుడు ఊర్లో బెల్ట్ షాప్ వద్ద మందు తాగుతుండగా వెంకటేష్ సాయి ఇద్దరు అక్కడికి వెళ్ళి మృతునితో కలిసి మనం బయటకు వెళ్ళి మాట్లాడుకుంటూ మందు తాగుదామని అని నమ్మబలికి అక్కడ నుండి మృతున్ని తమ వెంట ఇప్పటగూడెం గ్రామ శివారులోని ఐకెపి సెంటర్ వద్ద తీసుకువెళ్ళినారు. ఇంతలో శ్రవణ్‌కుమార్ కూడా తన వ్యవసాయ భూమి వద్ద నుండి ఐకెపి సెంటర్ వద్ద రాగా, అక్కడ అందరూ కలిసి తమ వెంట తీసుకెళ్ళి మందు, బీర్లు తాగినారు. ఇంతో మృతున్ని ఎందుకు తనభార్య



వెంట పడుతున్నావు అని శ్రవణ్‌కుమార్ అడగగా ఇట్టి విషయం మాటమాట పెరిగి శ్రవణ్‌కుమార్,వెంకటేష్ తమతో పాటు తెచ్చుకున్న సుత్తెతో కుడి కన్ను పక్కన, కుడి చెవి మెడపై చాతిపై కుడి కణతపై ఎడమ కాలు తొంటిపై బలంగా కొట్టి చంపివేసినారు.మృతున్ని చంపేటప్పుడు సాయికుమార్ రోడ్డుపై కాపలాగా ఉన్నాడు. నిందితుల వివరాలు 1.మోదాల శ్రవణ్‌కుమార్ తండ్రి లింగయ్య వయస్సు 28 సంవత్సరాలు కులం యాదవ్, వృత్తి వ్యవసాయం, నివాసం ఇప్పలగూడెం గ్రామం, కేతేపల్లి మండలం, 2. బండారి వెంకటేశ్వర్లు తండ్రి లక్ష్మయ్య, వయస్సు 27 సంవత్సరాలు కులం యాదవ్, వృత్తి సెంట్రింగ్‌పని, నివాసం వీరభద్రస్వామి గుడి దగ్గర, కుడకుడ గ్రామం, సూర్యాపేట, 3. బండారి సాయి కుమార్ తండ్రిలేట్ శ్రీను, వయస్సు 22 సంవత్సరాలు కులం యాదవ్, వృత్తి కూలి, నివాసం కుడకుడ గ్రామం, సూర్యాపేట, తేది 07.02.2024 రోజున పై(3) ముగ్గురు నేరస్తులను పట్టుబడి చేసి వారి నుండి నేరానికి ఉపయోగించిన మూడు సెల్‌ఫోన్‌లు, 2 మోటార్ సైకిల్‌లు, ఒక సుత్తెను స్వాదీనంపర్చుకున్నారు. ఇట్టి కేసును చేధించిన యస్.రాఘవరావు,సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్, శాలిగౌరారం మరియు కేతేపల్లి యస్.ఐ శివతేజ మరియు సిబ్బంది మహేష్, అజిత్ రెడ్డిని డిఎస్‌పి లక్ష్మినారాయణ అభినందించారు.

## ఎఫ్ఎల్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు



**ప్రభాతవార్త, సూర్యాపేట :** జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కలెక్టర్ కార్యాలయంలోని ఈవీఎంస్ గోడౌన్స్ నందు జరుగుతున్న ఓటింగ్ యంత్రాల ఎఫ్ఎల్‌సినీ ఎస్‌పి రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంకతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వివి ప్యాట్స్, బియులు, సిపిలను పకడ్బందీగా ఎఫ్ఎల్‌సి చేపట్టాలని నిర్దేశించిన సమయానికి అందించాలని సంబంధిత ఇంజనీర్లు, సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల విభాగం సిబ్బంది నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, అలాగే విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేస్తూ ఎఫ్ఎల్‌సిని పరిశీలించారు. నాలుగవ రోజు వరకు వివిప్యాట్స్ 750, బియులు 888, సియులు 751, ఎఫ్ఎల్‌సి చేపట్టామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఎస్‌పి రాహుల్ హెగ్డే మాట్లాడుతూ.. ఈవీఎం గోడౌన్ నందు పోలీసులు పకడ్బందీగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నుండి చకిలం రాజేశ్వరరావు, బీజేపీ నుండి అబిడ్, బిఎస్పి పార్టీ నుండి సాలిన్, వివిధ పార్టీల ప్రతినిధులు, తహసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాధవరాయినిగూడెంలో విష జ్వరాలు

- ఇంటింటికి జ్వర బాధితులు
- కీళ్ల నొప్పులు, జ్వరంతో ఆస్పత్రులపాలవుతున్న ప్రజలు
- పడకేసిన పారిశుధ్యం
- పట్టించుకోని వైద్య సిబ్బంది

**హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని 28వ వార్డులోగల మాధవరాయినిగూడెం గ్రామంలో ప్రజలంతా విష జ్వరాలతో అల్లాడుతున్నారు. గత రెండు నెలల నుంచి మాధవరాయినిగూడెంలో ప్రతి ఇంటిలో ఒకరికి రోజుల తరబడి జ్వరం, ఒళ్లు, కీళ్లనొప్పులతో బాధపడుతూ కోదాడ, ఖమ్మం, హైద్రాబాద్ ఆస్పత్రుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్న పరిస్థితి కనపడుతుంది. విపరీతమైన దోమలు, పారిశుధ్యం సరిగా లేకపోవడంవల్ల గ్రామంలో ప్రజలు విష జ్వరాలబారిన పడ్డారు. కొంతకాలం క్రితం ఇక్క డ మెడికల్ కా్యంప్ నిర్వహించినా సరైన వైద్య చికిత్స అందించకపోవడంతో ఈ జ్వరాలు తగ్గినట్టే తగ్గి మళ్లీ వస్తున్న పరిస్థితి ఉంది. వైద్యులు విష జ్వరాలు అం చనా వేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని జ్వర బాధితులు ఆరోపిస్తున్నారు. ఇటీవల కొంతమంది ఈ విషజ్వరాలబారిన పడి చనిపోయారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఇంత జరుగుతున్నా పారిశుద్ధ్యం మెరుగుపరచడంలో మునిస్పాల్టీ వారు మెరుగైన వైద్యం అందించడంలో జిల్లా వైద్య యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందింది. ఇప్పటికైనా వైద్య సిబ్బంది ప్రత్యేక స్పెషలిస్ట్ వైద్యులచే మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని అలాగే గ్రామంలోఉన్న పారిశుద్యాన్ని మెరుగుపరిచి బ్లీచింగ్ పౌడర్‌ను చల్లడంతోపాటు దోమల నివారణ చర్యలు చేపట్టాలని పలువురు

